



అనుదినం జనస్వరం

# నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక



1

హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్

మంగళవారం 07 ఫిబ్రవరి 2023


## అగ్రంపహాడ్ జాతర ఆదాయం రూ.81,949

**నవతెలంగాణ-ఆత్మకూర్**

ఆత్మకూర్ మండలం అగ్రంపహాడ్ మినీ మేడారం సమ్మక్క- సారలమ్మ జాతర ఫిబ్రవరి 1 నుండి 5వ తేదీ వరకు ఐదురోజుల పాటు భక్తుల కోలాహలంతో ఘనంగా జరిగింది. సోమవారం జాతర ప్రాంగణంలో దేవాదయ శాఖ ప్రత్యేక అధికారి అనిల్ కుమార్, ఈవో గుల్లపల్లి శేషగిరి, సర్పంచ్ మాదాసి అన్నపూర్ణ రాజు, జాతర పూజారుల ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు జరపగా ఆదాయం రూ.81,949లు వచ్చినట్లు జాతర చైర్మన్ గుల్లపల్లి శేషగిరి తెలిపారు. ఎన్నడు లేని విధంగా మినీ మేడారం జాతరలో ఆదాయం ఎక్కువగా రావడం ఇదే తొలిసారి అని అన్నారు. లెక్కింపు కార్యక్రమంలో సమ్మక్క పూజారి గోనెల సారంగపాణి, సారక్క పూజారి వెంకటేశ్వర్లు, అగ్రంపహాడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోతుల దాడిలో చిన్నారికి గాయాలు



**శాయంపేట :** మండలంలోని తహారాపూర్ గ్రామంలో కోతుల బెడద రోజురోజుకు తీవ్రతరం అవుతుంది. సోమవారం గ్రామంలో ఇంటి బయట ఆడుకుంటున్న మానసిక వికలాంగురాలు చిన్నారి సిరిపై కోతులు దాడి చేయడంతో చెంపపై తీవ్ర గాయాలయ్యాయి.ఆమెను శాయంపేట పిహెచ్‌సీకి తీసుకురాగా మందులు అందుబాటులో లేకపోవడంతో చికిత్స నిమిత్తం ఎంజిఎంకు తరలించారు. ఇదే రోజు జిట్టబోయిన సమ్మక్క కిరాణా షాపుకు వెళ్లి వస్తువులు కొనుగోలు చేసుకుని వస్తుండగా కోతులు దాడి చేయడంతో ఆమె రాళ్లపై పడడంతో కాలికి గాయాలయ్యాయి. కోతులు రోడ్లపైవెళ్తున్న చిన్నారులు, మహిళలపై దాడులు చేస్తూ రక్కుతున్నాయని, కోతుల బెడద నుండి కాపాడాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# 'హాత్ సే హాత్ జోడో'లో ఒకవైపు సీతక్క, మరోవైపు 'పొదెం'

## 'రేవంత్' మార్క్ యాత్ర

**నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి**

టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి 'హాత్ సే హాత్ జోడో' పాదయాత్ర చెల్లెలు ఎమ్మెల్యే సీతక్క సెంటిమెంటుతో ములుగు నియోజకవర్గంలో ప్రారంభించినా, పాదయాత్ర తొలిఅడుగులో ఒకవైపు ఎమ్మెల్యే సీతక్క, మరోవైపు భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యలను పక్కనపెట్టుకొని ప్రారంభించడం ఆసక్తికరంగా మారింది. ఈఇద్దరు నేతలను బిఆర్ఎస్ నేతలు తమ పార్టీలో చేర్చుకోవడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్న విషయం నియోజకవర్గంలో బహిరంగ రహస్యమే. ఈ క్రమంలో రేవంత్‌రెడ్డి పాదయాత్ర ములుగులో ప్రారంభంకావడం, ఇద్దరు ఆదివాసీ నేతలు 'పొదెం', సీతక్కల సమక్షంలో ముందుకు సాగడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. 'పొదెం' ములుగు నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన విషయం విధితమే. ఈ క్రమంలో ములుగు నియోజకవర్గంపై బిఆర్ఎస్ ఫోకస్‌పెట్టింది. తొలిదశలో ఎమ్మెల్యే సీతక్కను పార్టీలో చేర్చుకునే ప్రయత్నం చేసినా, అది ఫలించకపోవడంతో మలిదశలో 'పొదెం'పై దృష్టి సారించింది. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం బిఆర్ఎస్ నేతల ప్రయత్నాలు ఫలించకపోవడంతో కొత్తసమీకరణలపై దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆదివాసీలు అధికంగా వున్న నియోజకవర్గమైన ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్‌కు అభ్యర్థి కరువయ్యారు. గత కొన్నేండ్లుగా కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే సీతక్కను పార్టీలోకి తీసుకురావడానికి బిఆర్ఎస్ నేతలు తీవ్రంగా కృషి చేసినట్లు సమాచారం. సీతక్క కోసం చాలా కాలం బిఆర్ఎస్ నేతలు వేచి చూశారు. ప్రయత్నాలు ఫలించకపోవడంతో ప్రత్యామ్నాయంగా భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యపై దృష్టి కేంద్రీకరించారు. ములుగు నియోజకవర్గానికి చెందిన 'పొదెం' గతంలో రెండుసార్లు ఇక్కడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. గత ఎన్నికల్లో ఇక్కడ సీతక్కకు పార్టీ టికెట్ ఇవ్వడంతో 'పొదెం'కు భద్రాచలంలో పార్టీ టికెట్ ఇచ్చారు. వీరిద్దరు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 'పొదెం'కు ములుగు నియోజకవర్గంలో పట్టుంది. క్షేత్రస్థాయిలో పరిచయాలు, పలుకుబడి వుంది. ఈ క్రమంలో సీతక్క రాకపోవడంతో 'పొదెం'పై ఒత్తిడి పెంచారు. ఇందుకు 'పొదెం' నిరాకరించినట్లు పార్టీ శ్రేణుల ద్వారా తెలుస్తుంది.

### ప్రత్యామ్నాయ నేతల కోసం అన్వేషణ ...

ఎమ్మెల్యేలు సీతక్క, పొదెం వీరయ్యలపై చేసిన ప్రయత్నాలు విఫలమైన నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలు తాజాగా ములుగు నియోజకవర్గంలో ప్రత్యామ్నాయ నాయకత్వం కోసం అన్వేషిస్తున్నట్లు సమాచారం. పలువురు నేతలు ఇక్కడ బిఆర్ఎస్ పార్టీ టికెట్‌నాశిస్తున్నారు. వారెవరూ ఎమ్మెల్యే సీతక్కను ఎదుర్కొనే శక్తిసామర్థ్యాలు లేకపోవడంతో కొత్త అభ్యర్థుల కోసం అన్వేషిస్తున్నారు. ఆదివాసీ వర్గానికి చెందిన అభ్యర్థిని రంగంలోకి దించితేనే విజయం సాధ్యమవుతుందని భావించిన బిఆర్ఎస్ నాయకత్వం ఆ దిశగా తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి ములుగు నియోజకవర్గం మేడారం నుండి పాదయాత్రను ప్రారంభించడంతో ఈ యాత్రను బిఆర్ఎస్ వర్గాలు నిశితంగా పరిశీలిస్తున్నాయి. లంబాడీ సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు పోటీపడుతున్నా ఆదివాసీ వర్గంనేతలపై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తుంది. పలువురు అధికారుల పేర్లను కూడా పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. త్వరలోనే నియోజకవర్గానికి ఇన్‌ఛార్జిని నియమించి నియోజకవర్గంలో ప్రచారానికి శ్రీకారం చుట్టకపోతే నష్టం తప్పదన్న యోచనలో బీఆర్ఎస్ నాయకత్వం వుందని పార్టీ శ్రేణులు చెబుతున్నాయి.

## బల్దియా ప్రజావాణికి వినతుల వెల్లువ



**నవతెలంగాణ-వరంగల్**

బల్దియా పరిధిలోని పలు డివిజన్లోని ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని బల్దియాకు తరలివచ్చారు. బల్దియా ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలోని ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రావీణ్య వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. నేటి ప్రజావాణిలో మొత్తం 59 ఫిర్యాదులు విభాగాల వారిగా ఫిర్యాదుల వివరాలు: ఇంజనీరింగ్ విభాగం 07, టౌన్ ప్లానింగ్ విభాగం 38, పన్నుల విభాగం 06, ప్రజారోగ్య,శానిటేషన్ విభాగం 03, నీటి సరఫరా విభాగం 05 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ రవీందర్ యాదవ్, ఎస్ఈలు కృష్ణరావు, ప్రవీణ్ చంద్ర సిఎంహెచ్‌ఓ జ్ఞానేశ్వర్, సిహెచ్ఓ శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ వెంకన్నడిప్యూటీ కమీషనర్లు అనిసూర్ రషీద్, జోనా, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, డాక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల బాగు కోసమే సీపీఐ పోరాటం : తక్కళ్లపల్లి



**నవతెలంగాణ-ఎల్కతుర్తి**

పేదల బాగు కోసమే కమ్యూనిస్టు పార్టీ పోరాడుతున్నదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సిపిఐ జిల్లా స్థాయి శిక్షణా తరగతులు సోమవారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ముగిసాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి, కాంగ్రెస్, టీఆర్ఎస్ లాంటి పార్టీలకు అధికారమే లక్ష్యమని, కానీ సిపిఐకి పేదల అభ్యున్నతే ముఖ్యమని చెప్పారు. మహిళలు, విద్యార్థులు, కార్మిక, కర్షకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఐ నిరంతరం పోరాడుతుందని అన్నారు.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి,మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మండ సదాలక్ష్మి, సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరి రాములు, కర్రె లక్ష్మణ్, మద్రి శ్రీనివాస్,మంచాల రమాదేవి, రాసమల్ల దీనా, కె.వెంకటరమణ, నిమ్మల మనోహర్, కె. సదానందం, ఆరేపల్లి చంద్రమౌళి, ఎస్.రాజ్‌కుమార్, గడ్డం రాజనర్సు, శ్యామ్, తిరుమల, లలిత పాల్గొన్నారు.

## మతోన్మాద దాడులను ఖండించండి : కేవీపీఎస్



**నవతెలంగాణ-హన్మకొండ**

దళితులపై జరుగుతున్న మతోన్మాద దాడులను ఖండించాలని కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ సెంటర్లో ఈ దాడులను ఖండిస్తూ కెవిపిఎస్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దళితులపై దాడులు పెరిగాయన్నారు. ఆర్ఎస్ఎస్ ఎజెండా అమలులో భాగంగా బిజెపి ఈ విధంగా దాడులు చేయిస్తుందని ప్రజలను విభజించి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందన్నారు. నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నందిపేట్ గ్రామంలో శివస్వాముల ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్ మతోన్మాదులు దళిత వాడలోకి వెళ్లి మహిళలు అని చూడకుండా వారి పై విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టారు. సోషల్ మీడియాలోని ఒక ప్రచారాన్ని దళితులే చేశారని ఏ ఆధారం లేకున్నా ఆర్ఎస్ఎస్ గుండాలు స్వాముల వేషంలో దళితులపై దాడి చేశారు. ఈ దాడిని కెవిపిఎస్ హన్మకొండ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరించారు. దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించి వారి పై ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో అన్ని ప్రజాసంఘాలను, మేధావులను కలుపుకొని ప్రజాఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య. ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, కనకం కావ్య శ్రీ, అర్షం రామ్ ఖీ, రాజు, జడ రమేష్, దుర్గ, అనిత, సంపత్, రాణి, రమ, స్రవంతి, శ్వేత, స్వర్ణలత, ప్రజా సంఘాలనాయకులు యాకన్న, మల్లయ్య, ఎన్నం వెంకటేశ్వర్లు, కంచర్ల కుమారస్వామి, శ్రీకాంత్, జెట్టి లక్ష్మి, సప్పిడి మనోహర్,నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి : రేవంత్‌రెడ్డి



**నవతెలంగాణ-ఆత్మకూర్**

హామీలు నెరవేర్చని బిఆర్ఎస్ దోపిడి ప్రభుత్వంపై ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్ల పని చేసి పరకాలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ప్రారంభ కార్యక్రమంలో భాగంగా మేడారం వెళుతున్న రేవంత్ రెడ్డి కి మండలంలోని గుడెప్పాడ్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ పరకాల ఇన్చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య, ఆత్మకూర్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్, పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పర్వతగిరి రాజు, గీసుగొండ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ 500 మంది కాంగ్రెస్ నాయకులు భారీ గజమాలతో రేవంత్ రెడ్డి కి స్వాగతం పలికి సత్కరించారు.కార్యకర్తలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని బిఆర్ఎస్ ఎమ్మెల్యే చల్లా అధర్మారెడ్డి అవినీతి అక్రమాలపై, భూకబ్జాలపై ప్రతిఒక్క కాంగ్రెస్ కార్యకర్త ఉరిమే ఉత్సాహంతో పెద్దఎత్తున పోరాటం చేసి ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. విద్యా ర్థులకు, రైతులకు,నిరుద్యోగులకు, ఉద్యోగులకు యావత్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీరం రజనీకర్ రెడ్డి, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు, చౌళ్లపెల్లి సర్పంచ్ కంచ రవి కుమార్, ఓబీసీ నియోజకవర్గ కోఆర్డినేటర్ భయ్యా తిరుపతి, వంచనగిరి ఎంపిటిసి సారంగం, పాక్స్ చైర్మన్ రవీందర్, అక్కంపేట ఎంపీటీసీ పోగుల ఇందిరా రాజిరెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు, సందీప్, ఉడుత మహేందర్, మండలాలు, గ్రామశాఖల అధ్యక్షులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**హనుమకొండ చౌరస్తా :** కాంగ్రెస్ పార్టీ హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ అధ్యక్షులు, వరంగల్ పార్లమెంట్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మను దర్శించు కొని పాద యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. వరంగల్ వెస్ట్ నియోజకవర్గం ఇన్చార్జ్ నాయిని రాజేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో చాలా ఘనంగా ఈరోజు పాద యాత్ర ప్రారంభించడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నాట్లు కాంగ్రెస్ పార్టీ పాదయాత్ర 119 నియోజకవర్గాల్లో ఏఐసిసి ఆదేశాల ప్రకారం ఈరోజు ప్రారంభించడం జరిగింది అని అన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సోనియా గాంధీఇస్తే, ఎన్నికల సమయంలో తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుతానని, మిగతా వాగ్దానాలతో కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి. ప్రజలను ఇబ్బంది పెట్టి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అవినీతి, రాష్ట్రాన్ని అధోగతి చేసినందున, అంధకారంలో ఉన్న రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకొని తెలంగాణ ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకోవడానికి సోనియా గాంధీ రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖర్గే ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో పాద యాత్ర చేపట్టడం జరిగింది. రాబోయేది తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రతి ఒక్క తెలంగాణ బిడ్డ తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయి అనుకున్నారు, అవన్నీ నెరవేరుస్తామని , కాంగ్రెస్ పార్టీ ద్వారా ప్రతి గడపకు న్యాయం జరుగుతుంన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆరూరి సాంబయ్య హనుమకొండ మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు మేరీ ఉపాధ్యక్షులు బండారి మధు , తెలంగాణ కొమురయ్య, సుకన్య, జన్ను రవి, మహేష్, కిరణ్, రమేష్ దితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడీ

## బడ్జెట్‌లో నామమాత్రంగానే నిధుల పెంపు

**నవతెలంగాణ-వరంగల్**

తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి హరీష్ రావు 2023-24 ఏడాదికి రూ.2,90,395 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. 2003-24 ఏడాదికి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిధులు కేటాయించడమే తప్ప ఖర్చు చేయడం లేదని ఈ బడ్జెట్ అంకెల గారడిగా ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. రూ.35,525 కోట్లఅప్పుల రూపేణ తేవడానికి చూపెడుతున్నారు. రెవెన్యూ, బడ్జెట్ ఆదాయ రూపేనా రూ.2,11,680 కోట్ల పనులు తదితర వాటి ద్వారా వచ్చే వాటి ద్వారా చూపెడుతున్నారు. ఇది భారీ బడ్జెట్ గానే చెప్పవచ్చు కానీ ఇది అంకెల గారడి లా కనబడుతుంది. ఎందుకంటే గతం కన్నా కేటాయింపులు భారీగా కనబడుతున్న ప్పటికీ ప్రత్యేకంగా విద్యారంగాన్ని గాని వైద్య రంగాన్ని కానీ విస్మరించినట్లు అట్లాగే పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు సమస్యలు పరిష్కరిస్తున్నట్లు ఈ బడ్జెట్ లో కనబడలేదు. ప్రధానంగాఎక్కువ కేటాయిం పుల లోరోడ్లు, భవనాల,అట్లాగే ఇరిగేషన్ కు పెద్ద స్థాయి లో ప్రభుత్వం కేటాయించింది.

కాంట్రాక్టర్లకు ఉపయోగపడుతుందే తప్ప ప్రజలకు ఉపయోగపడుతుం దోవేచి చూడాల్సిందే. భారీస్థాయిలో నిధులు కేటా యింపులు కనబడుతున్నప్పటికీ విద్య,వైద్య రంగాలకు సంబంధించిన కేటాయింపులు డెవలప్మెంట్ పై ఎలాంటి దృష్టి పెట్టినట్లు కనబడలేదు. ఇప్పటికీ ప్ర భుత్వ విద్యా అంతకూడా సంక్షోభాన్ని ఎదుర్కొంటుంది. ప్రభుత్వ స్కూల్లో అట్లాగే ఉన్నాయి. వాటికి కేటాయింపులు నామ మాత్రంగానే ఉన్నాయి. బడ్జెట్ కన్నా 2, 3 వేల కోట్లు కన్నా ఎక్కువ కేటాయించినట్లు కనబడటం లేదు. ప్రధానంగా పట్టణాల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల స్థలాలు 12వేల కోట్ల తోటి రాష్ట్ర వ్యాప్తం గా సుమారు 2.5 లక్షల ఇళ్లను పూర్తిచేయాలని ప్రభుత్వం చెప్తుంది. ఈబడ్జెట్లో 3లక్షలు ఆర్థిక సాయం చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

నియోజకవర్గానికి 2వేల ఇళ్లకు మాత్రమే ఇ స్తున్న మంటు ప్రకటించింది. రాష్ట్రం వ్యాప్తంగా 2. 65 లక్షల ఇళ్లకుబడ్జెట్లో కేటాయింపులు చేస్తున్నట్టు ప్రభుత్వం చెప్తుంది. కానీ పెరిగిన ధరలకు రూ.3 లక్షలతో ఇల్లు పూర్తయ్యే పరిస్థితిలో లేదు. కాంట్రాక్టులకు ఉపయోగపడే విధంగా తప్ప లబ్ధిదారులకు ఏమాత్రం ఉపయోగపడేటట్లు లేదు.

ఈ కేటాయింపులో ఇల్లు, ఇళ్ల స్థలాలు సమస్య వాటిని పూర్తిచేసే, వాటిని పూర్తిచేసే బడ్జెట్ లేదు ఎస్సీ,ఎస్టీ సంబంధించిన సంక్షేమం మీద సబ్‌ప్లాన్ నిధులు కేటాయించిన కూడా ఖర్చు పెట్టే పరిస్థితులు లేదు. సబ్‌ప్లాన్ నిధుల్లో కూడా 45 శాతం వక్ర మార్గంలో పోతుందని నివేదికలు చెబుతున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు. అనుకున్న స్థాయిలో నిధులను కేటాయిస్తు న్నామని చెప్పడం తప్ప, ఏదైతే మౌలికమైన విద్య వైద్యం ఎస్సీ ఎస్టీ సంక్షేమం ఇల్లు ఇళ్ల స్థలాల సమస్య వాటి మీద ఎలాంటి కేటాయింపులు ఎక్కువగా కనబడటం లేదు.

ఇరిగేషన్ రోడ్లు భవనాల మీద పెట్టిన దష్టి ప్రజల సంక్షేమ రంగాల మీద పెట్టినట్టు మాత్రం కనబడటం లేదని, పేరుకు చూస్తే మాత్రం గత బడ్జెట్ కన్నా ఈ బడ్జెట్ సైజులో పెద్దగా కనబడ్డ ఒక ఎన్నికల గారడని పలువురు మేధావి వర్గం అనుకుంటున్నారు. 2014 సంవత్సరం నుండి 2020 వరకు దళితులకు 55772 కోట్లు నిధులు కేటాయించి 32 వేల 982 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. గిరిజనులకు 32 వేల 85 కోట్లు నిధులను కేటాయించగా 21 87 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. వెనుకబడిన తరగతులకు 22 2496 కోట్లు నిధులను కేటాయించి 14943 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని విమర్శలు వినవస్తున్నాయి.

### సబ్ ప్లాన్ నిధులను 100శాతం ఖర్చు చేయాలి : రంగయ్య, సిపిఐ (ఎం) జిల్లా అధ్యక్షుడు



బడ్జెట్లో కేటా యించిన ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను 100శాతం ఖర్చు చేయాలి. బడ్జెట్లో కేటాయించిన నిధులను 65శాతం కన్నా మించి ఖర్చు చేయడం లేదు. అందువల్లనే ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులకే పరిమితం కాకుండా వాటిని నిధులకు కేటాయించి వెనుకబడిన తరగతులకు సంక్షేమానికి కృషి చేయాలి. ఎస్సీ ఎస్టీ బీసీ గ్రామపంచా యతీలకు నిధులను కేటాయించి ఖర్చు చేయడం లేదు.

### బడ్జెట్ కాంట్రాక్టులకే లాభదాయకం : సాగర్, సిపిఐ ఎం రంగసాయిపేట ఏరియా కార్యదర్శి



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రోడ్లు భవనాలకు, ఇరిగేషన్ కు ఎక్కువ నిధులు కేటాయించి కాంట్రాక్టర్లకే లాభదా యకంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ఉంది. స్కిల్ డెవలప్మెంట్ కింద ఎక్కువ నిధులను కేటాయించలేదు. సొంత ఇంటి స్థలం ఉన్నవారికి మూడు లక్షలు రూపాయలతో ఇల్లు నిర్మించుకోవడం కష్టం.

ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయిస్తున్నప్పటికీ 45 శాతం వక్రమార్గంలో పోతున్నాయి. ఇదంతా ఎన్నికల గారడి అని చెప్పవచ్చు.

### బడ్జెట్లో విద్యారంగానికి తీరని అన్యాయం : హకిం నవీద్, ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలకు ప్రభుత్వ యూని వర్సిటీలకు ఈ బడ్జెట్ వల్ల ఎటువంటి ఉపయోగం లేదు, విద్యారంగం పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు బడ్జెట్ లో కనబడుతున్నది.

# కేసీఆర్ మోసం చేయని వర్గమే లేదు : వైఎస్ షర్మిలా



**నవతెలంగాణ-హన్మకొండ**

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేయని వర్గమే లేదని చివరకు జర్నలిస్టులను కూడా మోసం చేశాడని వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిల అన్నారు. ప్రజాప్రస్థాన యాత్రలో భాగంగా ఆదివారం ఆమె హన్మకొండలో పర్యటించారు. ప్రజా ప్రస్థాన యాత్ర ములుగు రోడ్డు జంక్షన్ నుండి అలంకారం మీదుగా హనుమకొండ చౌరస్తా నుండి పబ్లిక్ గార్డెన్ వరకు పాదయాత్ర చేసిన అనంతరం పబ్లిక్ గార్డెన్ వద్ద జరిగిన సభలో మాట్లాడారు. రాష్ట్రంలో వైయస్సార్ పాలన తీసుకురావడానికి ఇప్పటివరకు 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేశానని ఈరోజు వరంగల్ జిల్లా ప్రజలు నాకు ఇచ్చిన అభిమానాన్ని ఎప్పటికీ మరచి పోలేననీ ఆనందం వ్యక్తం చేశారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి మరణించి 13 సంవత్సరాలు పూర్తయిన ఇప్పటికీ ఆయన జ్ఞాపకాలు ప్రజలు మర్చిపోలేదని మహనీయులకు మరణమే లేదని అన్నారు. వైయస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సంక్షేమ పథకాలు రైతులకు ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ , రాష్ట్రంలో 46 లక్షల మందికి ఇందిరమ్మ ఇల్లు కట్టించారని మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు చేసిన ఘనత ఆయననే అన్నారు.

వరంగల్ అభివృద్ధికి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎనలేని కృషిచేశారని జిల్లాలోని రైతులందరికీ సాగునీరు అందించాలని దేవాదుల ప్రాజెక్టు 70 శాతం పూర్తి చేసాడని ఎస్సారెస్పీ కాలువ ద్వారా చివరి ఆయకట్టు వరకు రైతులకు నీళ్లు అందించాలని ఆయన చేసిన పనులు తప్ప ఇంతవరకు కేసీఆర్ రైతులకు ఒక్క పని కూడా చేయాలేదని ఎద్దేవా చేసారు. రాష్ట్రంలో కేసీఆర్ మోసం చేయని వర్గమే మిగలలేదని ఇంటికో ఉద్యోగం ఇస్తానని తన ఇంట్లోనే ముగ్గురికి ఉద్యోగాలు ఇచ్చాడని నిరుద్యోగ భతి, రైతులకు ఉచిత ఎరువులు, దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశాడన్నారు. చివరకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వరంగల్లో జర్నలిస్టు లకు జర్నలిస్ట్ కాలనీ కడతానని వారిని కూడా మోసం చేశారన్నారు.

జిల్లాలో కూడా ఎమ్మెల్యేలు భూకబ్జాలకు పాల్పడుతున్నారని మళ్లీ గెలిపిస్తే నగరంలో సెంటు భూమి కూడా ఉండదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ టిపిని గెలిపిస్తే ఇల్లు లేని పేదలందరికీ మహిళల పేరు మీద డబుల్ బెడ్ రూములు కట్టిస్తానని , బెల్టు షాపులన్నీ రద్దు చేస్తానని, తన మొదటి సంతకం ఉద్యోగాల భర్తీ పైన పెడతానని రాష్ట్రంలో తిరిగి వైఎస్ఆర్ పాలన తీసుకురావడమే తన లక్ష్యమని అన్నారు. ఈయాత్రలో వైయస్సార్ టిపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి కౌటిల్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి చల్ల అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

**కాజీపేట :** టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ ఇచ్చిన హామీలను మరచి పాలన సాగిస్తున్నారని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. హనుమకొండ జిల్లా కాళోజీ అదాలత్ జంక్షన్ మీదుగా సుబేదారి, ఫాతిమా, కాజీపేట, బాపూజీ నగర్, మడికొండ వరకు సోమవారం షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగింది. స్థానిక పార్టీ నాయకులు షర్మిలకు స్వాగతం పలికారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎందరో బలిదానాలతో సాధించుకున్న తెలంగాణలో కెసిఆర్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తూ పాలన సాగిస్తున్నారు. కెసిఆర్ బిడ్డ కవిత లిక్కర్ స్కామ్ లో, వారసుడు కేటీఆర్ రియల్ ఎస్టేట్ దందాలతో బిజీగా ఉన్నారన్నారు. కుటుంబ పాలన సాగిస్తున్న కెసిఆర్ పాలనకు చరమగీతం పాడే రోజు దగ్గర్లోనే ఉందని ప్రజలకు అన్ని విషయాల అవగాహన వచ్చిందన్నారు. పేదలకు ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నేటికీ ఒక్కరికి కూడా అందలేదని, దళిత బంధు పథకం అర్హులకు దక్కడం లేదన్నారు. వైయస్ హయాంలో ప్రజా సంక్షేమ పథకాలు ఆరోగ్యశ్రీ, 108, రైతులకు ఉచిత కరెంటు, ఏకకాలంలో రుణమాఫీ, ఫీజు రీయింబర్స్ మెంట్ లాంటి అనేక సంక్షేమ పథకాలు అమలయ్యా యన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో స్టేట్ యూత్ కమిటీ మెంబర్ బొడ్డు శ్రావణ్, కౌటిల్ రెడ్డి, నదీమ్ శాంతి, పిట్ట రాంరెడ్డి, అమరేందర్ రెడ్డి, కుమార్ రఘు రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాల అభివృద్ధి

## హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్



**నవతెలంగాణ-నడికూడ**

మండలంలోని కౌకొండ గ్రామంలో ఇటీవల వివాహం జరిగిన డాక్టర్ ఈర్ల రాకేష్ దంపతులను ఆశీర్వదించి అనంతరం కౌకొండ ఉపసర్పంచ్ ముక్కెర సురేష్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఈటెల రాజేందర్ పరామర్శించి చిత్రపటానికి పూల నివాళులర్పించారు. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ కేంద్రం నిధులతోనే గ్రామాల అభివద్ధి జరుగుతున్నా యని రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని ప్రజలు బిజెపి వైపు చూస్తున్నా రని ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి నాయకులు సైనికుల పనిచేసి పార్టీ అభి వృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ మేకల రాజవీరు, సర్వాపూర్ ఉపసర్పంచ్ దండు సురేష్, ముక్కెర రాకేష్, ముక్కెర అశోక్, నాయకులు గోల్కొండ రాజు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలి



**నవతెలంగాణ-సుబేదారి**

జీవో నెం.99తో వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలనిజిల్లా కలెక్టర్ కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు విజాక్ కన్వీనర్ నల్లెల్ల రాజయ్య , నిరుద్యోగ అభ్యర్థులు విజ్ఞాపన పత్రం అంద జేసారు. వెంటనే స్పందించిన కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారిని పిలిచి అయిదేండ్లుగా నోటిఫికేషన్ ఎందుకివ్వలేదంటూ ప్రశ్నించి బ్యాక్లాగ్ పోస్టుల నోటిఫికేషన్ జారీలో గల జాప్యం గురించి ప్రస్తావించగా జిల్లా సంక్షేమ అధికారి సమాధానమిస్తూ ప్రభుత్వ అన్ని విభాగాలనుండ మొత్తం ఖాళీల వివరాలు రాగానే ఒక నెలరోజులలోగ నోటిఫికేషన్ జారీ చేస్తామని జారీ క్రమంలో జీవో 99 వర్తింపు పై వివరణ తీసుకుని అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ వికలాంగులు వక్కల రాజు,యు.యుగేంధర్ పాల్గొన్నారు. అనంతరం వికలాంగుల జేఏసీ కన్వీనర్ మాట్లాడుతూ ప్రతిసారి నోటిఫికేషన్ లో కొన్ని పోస్టులు మిగిలి పోతుంటే స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో 99 ఆధారంగా అన్ని కేటగిరీల ప్రకారంగా నోటిఫికేషన్ జారీ చేసిన సంవత్సరంలోనే భర్తీ చేయవలసిందని తెలియజేయటం జరిగింది. ప్రస్తుతం జారీ చేసే నోటిఫికేషన్ జీవో 99 వర్తింపు తప్పని సరి పాటించాలని విజ్ఞప్తి చేసినామన్నారు.

## ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వాలి : సీపీఎం



**నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ**

ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనకు ఫిబ్రవరి 9 న హైదరాబాద్‌లో జరిగే ప్రజా సంఘాల మహాధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కన్వీనర్ బోట్ల చక్రపాణి సోమవారం సీపీఎం కార్యాలయంలో జరిగిన హన్మకొండసౌత్ మండల సమావేశం పాల్గొని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండ్ల స్థలాల కోసం అనేక జిల్లాల్లో గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. సొంతస్థలం ఉన్న వారికి 5 లక్షల రూ. ఇవ్వాలని, స్థలం లేని వారికి 120 గజాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్ బెడ్రమ్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశం లో హనుమకొండ సౌత్ మండల కార్యదర్శి మంద సంపత్, మండల కమిటీ సభ్యులు ఆలకుంట యాకయ్య, దూడపాక రాజేందర్, ఆలకుంట మల్లయ్య, నోముల కిషోర్ , ఎన్నం వెంకటేశ్వర్లు కంచర్ల కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలపై జరిగే దాడులపై ఉద్యమించాలి

### డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్





**నవతెలంగాణ-ఎన్జీవోస్‌కాలనీ**

మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ పిలుపునిచ్చారు. సోమవారం హనుమకొండ రాంనగర్ సుందరయ్య భవన్లో డివైఎఫ్ఐ యంగ్ ఉమెన్స్ కన్వెన్షన్ జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు ఏదో ఒకచోట మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయని వాటిని అరికట్టడంలో పాలకులు విఫలమయ్యా రని మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు చేసినప్పటికీ దాడులు పెరిగిపోతూనే ఉన్నాయని, మహిళలను కించపరిచే విధంగా కార్పొరేట్ వ్యాపార సంస్థలు వ్యవహరిస్తున్నాయన్నారు మహిళల కోసం ఏర్పాటు చేసిన చట్టాలను పగడ్బందీగా అమలు చేసి రక్షణ కల్పించాలని, మహిళలు సమాజంలో సగభాగం అయినప్పుడు విద్యా ఉపాధి రంగంలో సముచిత స్థానం కల్పించాలని, అసమానత లేని సమాజ నిర్మాణం కోసం జరిగే పోరాటంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నోముల కిషోర్, దోగ్గేల తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, జిల్లా సహాయ కార్యదర్శిలు ఓర్సు చిరంజీవి చిట్యాల విజయ కుమార్ లు పాల్గొన్నారు. తర్వాత డివైఎఫ్ఐ జిల్లా యంగ్ ఉమెన్స్ కమిటీ ఎన్నిక జరుగగా జిల్లా కన్వీనర్‌గా కత్తిగీత, కో-కన్వీనర్‌గా ఎస్.మౌనిక, సంధ్య, గాయాల అనుష, శ్రీలత భాగ్యలక్ష్మి, సభ్యులుగా మాధవి, రాధిక, అనిత, కర్ణ సుష్మ భాను శ్రావణి సుష్మిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.

## గ్రామాలను ఖాళీ చేయడాన్ని విరమించుకోవాలి

### రైతు సంఘాల డిమాండ్



**నవతెలంగాణ-బయ్యారం**

మండల కేంద్రంలో ఆదివాసి అటవీ హక్కుల పరిరక్షణ సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వామపక్ష రైతు సం ఘాల ఆధ్వర్యంలో సోమవారం అటవీ సంరక్షణ 2022 నియమాల జిఓ కాపీలను దగ్ధంచేసి నిరసన తెలంపడం జరిగింది. అనంతరం డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని మండల తహసిల్దార్ కు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం, సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్కే.సైదులు మాట్లాడుతూ అడవులు ఆ ప్రాంతాల్లోని భూగర్భవనాలు కార్పొరేట్లకు దారా దత్తం చేయటానికి ఆదివాసులు, ఇతర అటవీ నివాసులను గెంటి వేయడానికి కేంద్రంలోని మోడీ సర్కార్, అటవీ సంరక్షణ నియమాలు 2022 పేరిట 2022 జూన్ 28న అప్రకటిత యుద్ధాన్ని ప్రకటించిందన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లో తనమంద బలంతో ఆమోదించబోతున్నదని, నూతన సవరణ నియమాలు ఆదివాసుల హక్కులకు సంబంధించిన పీసా, తదితర చట్టాలను ఉల్లంఘిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల కార్యదర్శి తోకల వెంకన్న, చింత వెంకన్న, రామచంద్రుల మురళి, వెంకటనర్సు, శ్యామసుందర్, కాంతారావు, రాందాసు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక






మార్చి చివరి నాటికి

## మన ఊరు మన బడి మొదటి దశ పూర్తి చేయాలి

**సెంట్రల్ పూలింగ్ విధానం ద్వారా నిధుల విడుదల**

**ప్రతి పాఠశాల పై ప్రత్యేక దష్టి సారించి వేగంగా పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

మార్చి చివరి నాటికి మొదటి దశ మన ఊరు మన బడి పనులు పూర్తి చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధించిన అధికారులను ఆదేశించారు. భూపాలపల్లి, ఘన్ పూర్, రేగొండ మండలాల పరిధిలో మొదటి దశలో ఎంపిక చేసిన పాఠశాలలో మన ఊరు మన బడి పనుల పురోగతి పై శాఖల అధికారులతో కలెక్టర్ ఛాంబర్ లో రివ్యూ నిర్వహించారు. జిల్లాలో మొదటి దశలో 149 పాఠశాలలో పనులు చేపట్టామని, ప్రతి మండలానికి 2 చొప్పున 22 పాఠశాలలు ఈ నెలలో ప్రారంభమవుతాయని అన్నారు. మన ఊరు మనబడి కార్యక్రమం పై ప్రత్యేక శ్రద్ధ వహించి పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజూ 3 మండలాల చొప్పున పనుల పురోగతి పై రివ్యూ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. భూపాలపల్లి, రేగొండ, ఘన్ పూర్ మండలాల పరిధిలో మొదటి దశ లో ఎంపిక చేసిన పాఠశాలల పనుల పురోగతి వరాలను అధికారుల ద్వారా కలెక్టర్ ఆరా తీశారు. మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నిధులకు ఎలాంటి కొరత లేకుండా ఎప్పటికప్పుడు నిధులు విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ పూలింగ్ విధానం ద్వారా నిధులు విడుదల చేస్తుందని, మన జిల్లా అత్యధికంగా నిధులు వినియోగించుకునేలా పనులు త్వరగా పూర్తిచేసి ఎఫ్.టి.ఓ జనరేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి పాఠశాల పరిధిలో మన ఊరు మనబడి కాంపోనెంట్ కింద మంజూరు చేసిన పనులు ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని, ప్రతి పని ఎంబీ రికార్డు నమోదు చేసి ఎఫ్.టి.ఓ జనరేట్ చేయడం మార్చి చివరి నాటికి పూర్తి కావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు పిడి డిఆర్డిఏ పురుషోత్తం సి పి ఓ శామ్యూల్ జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఇంజనీరింగ్ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలి

**ఏఐటీయుసి ఆధ్వర్యంలో ఆర్ ఎల్ సి కార్యాలయం ముందు ధర్నా**

**నవతెలంగాణ- కోల్‌బెల్ట్:**

హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సింగరేణిలో ఎన్నికలు నిర్వహించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ లోని ఆర్ ఎల్ సి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో భూపాలపల్లి నుండి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణిలో ఎన్నికల కాలపరిమితి ముగిసినా టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం గా రద్దు చేయలేదని, వెంటనే ఆ సంఘం గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైకోర్టు తీర్పును గౌరవించి ఇప్పటికైనా సంస్థలో ట్రేడ్ యూనియన్ ఎన్నికల నిర్వహించాలని, అప్పటిదాకా టీబీజీకేస్ సంఘాన్ని కూడా ఒక కార్మిక సంఘం లాగానే యాజమాన్యం చూడాలని సూచించారు. ప్రభుత్వ రాజకీయ జోక్యం మూలంగానే సింగరేణిలో ఎన్నికలు జరగడంలేదని, టీబీజీకేస్ కు ఓటమి భయం పట్టుకున్నదని ఎద్దేవ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నుండి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మధుగాని విజయేందర్, గంగసారపు శ్రీనివాస్, తాళ్ల పోశం, పి. నారాయణ, ఫిట్ సెక్రెటరీ దోర్నాల తిరుపతి, జెండాల కొమరయ్య కాపు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం నాచారంలో తట్టెడు మట్టి పోయలే

**మాజీ ఎంపిపి ఇస్నపు రవి**

**నవతెలంగాణ-మల్హర్ రావు**

బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు నుంచి నాచారం గ్రామంలో తట్టెడు మట్టి పోయలేదని మాజీ ఎంపిపి ఇస్నపు రవి, మాజీ సర్పంచ్ ఒర్రె రాజైలు ఆరోపించారు.సోమవారం నాచారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కన్నూరి రవి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు నాచారం గ్రామంలో వాడవాడకు సిసి రోడ్లు, కల్వర్టులు,డ్రైనేజీలు, గ్రామం నుంచి మల్లన్న గుట్ట వరకు సిసి రోడ్డు, 24 గంటల్లో మల్లన్న గుట్టకు విద్యుత్ సరాపరా, సబ్ స్టేషన్లు,విద్య,వైద్యం తదితరవి తమ నాయకుడు శ్రీదర్ బాబు, కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగితే బిఆర్ఎస్ పార్టీ చేసిమట్లుగా పుట్ట మధు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. మదు హయాంలో గ్రామంలో తట్టెడు మట్టి పోయలేదని, ఒక రోడ్డు, డ్రైనేజీ కట్టలేదన్నారు.బీఆర్ఎస్ లో పది మంది చేరితే 200 మందిని చెప్పడం సిగ్గుసేటన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దారోత్ శారద రవి,వార్డు సభ్యులు రమా శ్రీనివాస్, తోకల శ్రీనివాస్, భూతు అధ్యక్షుడు కన్నూరి అశోక్, భాస్కర్,నాయకులు బండారి చిన ముత్తయ్య, పెరక రమేష్, బెతూ ఐలయ్య,రాజు, మల్లేష్, మదు, దొగ్గేల సంపత్,రఘు, సునీల్ పాల్గొన్నారు.

## వీడివో క్వార్టర్స్ పై అధికారుల విచారణ

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఉన్న వీడివో క్వార్టర్స్ ను సోమవారం ఎంపీడీవో అరుంధతి. తహసిల్దార్ సతీష్ కుమార్ విచారణ చేపట్టారు. 40 సంవత్సరాల క్రితం నిర్మించిన విడిఓ క్వాటర్స్ (విలేజ్ డెవలప్మెంట్ అధికారి క్వార్టర్స్) ను ఇద్దరు వ్యక్తులు తమ ఆధీనంలోకి తీసుకొని వాటిని దక్కించుకునే ప్రయత్నం చేస్తుండగా పలువురు కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు. దీంతో కలెక్టర్ భవిష్ మిశ్రా ఆ క్వార్టర్స్ లను పరిశీలించారు. దీనిపై పూర్తి సమాచారం తమకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు వచ్చి విచారణ చేపట్టారు. వీడియో క్వార్టర్స్ ను గ్రామపంచాయతీ నేతత్వంలో నిర్మించారు. పంచాయతీ కార్యాలయ ఆధీనంలోనే అద్దెకు ఇచ్చారు. అద్దెకు తీసుకున్న వారు 99 ఏళ్లు లీజుకు తీసుకున్నట్లు చెప్తున్నారు. ఈ రెండు భవనాలు ఇద్దరు వ్యక్తుల చేతుల్లో పెట్టుకొని వాటిని ఇతరులకు వేళల్లో అద్దెకు ఇస్తున్నారు. వాటి ముందు చిన్న చిరు వ్యాపారులు కూరగాయలు తదితర షాపులు పెట్టుకొని జీవం జీవిస్తున్నారు. ఈ క్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ ఎంపీపీ గా ఉన్న సమయంలో వీడిఓ క్వాటర్స్ ను స్వాధీనం చేసుకోవాలని మండల సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేయించి గత కలెక్టర్లకు ఫిర్యాదు చేశారు. దీంతో సదరు వ్యక్తి కోర్టుకు వెళ్లారు. కోర్టు ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వగా కొన్ని సంవత్సరాలు అలాగే ఉంది .ఆ గడువు ఇటీవల కాలంలో ముగిసింది. దీంతో మళ్లీ వీడియో క్వాటర్స్ లను స్వాధీనం చేసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో విచారణకు ఆదేశించారు. దీంతో అధికారులు విచారణ చేపడుతున్నారు. ప్రస్తుతం వాటి విలువ కోట్ల రూపాయలు ఉండడంతో గ్రామస్థులు క్వార్టర్స్ లను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నారు.



# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు లాక్కోవడం సరికాదు

**సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

**జర్నలిస్టుల దీక్షకు సంపూర్ణ మద్దతు**

**నవతెలంగాణ-భూపాలపల్లి**



ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి పరోక్షంగా పాటుపడుతున్న జర్నలిస్టుల కు కేటాయించిన ఇండ్ల స్థలాలు లాక్కోవడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేపట్టిన నిరవధిక దీక్షలు సోమవారం నాటికి ఐదవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జర్నలిస్టుల దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి ఆయన మాట్లాడుతూ... జిల్లా కేంద్రం లోని పుల్లూరి రామయ్య పల్లి శివారు లో 141 సర్వే నెంబర్లో 50 మంది జర్నలిస్టులకు 2013లో పట్టాలు ఇచ్చారని తెలిపారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బోరు కూడా వేశారని తెలిపారు. విద్యుత్ మీటర్లు కూడా అమర్చారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టరేట్ కార్యాలయం ముందు 80 ఫీట్ల రోడ్డును కూడా వదిలి ఇంటి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని వివరించారు. ఐఏఎస్ చదివిన కలెక్టర్ నూతనంగా నిర్మాణం చేపడుతున్న కలెక్టర్ కార్యాలయానికి ఈ స్థలం వాస్తుకు లేదని సాకుతో జర్నలిస్టుల కు అన్యాయం చేయడం సరికాదన్నారు. కలెక్టర్ వాస్తు శాస్త్రం చదవరా లేక ఐఏఎస్ చదవరో అర్థం కావటం లేదని . ఒక్క జిల్లా పాలన అధికారి అయి ఉండి ఐ ఉండి వాస్తు పేరు చెప్పి జర్నలిస్టులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక ల ముందు ప్రతి జర్నలిస్ట్ లకు స్వంత ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఒక్క జర్నలిస్టు కూడా ఇళ్ల స్థలం కానీ ఇల్లు కట్టించిన దాఖలు లేవన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక పాలకులు జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు వారికే అందిస్తూ ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు లేనట్లయితే సిపిఐ ఆధ్వర్యంలో సమరశీలిపోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దమెర కిరణ్ ,నాయకులు శ్రవణ్ సిరిమల రాజు, గట్టు రాకేష్,పవన్,విజయలక్ష్మి ,రంజిత్,రవీందర్,సతీష్,రమేష్,శేకర్, జోతీ,రాజేందర్,కుమ్మరి రాజు,రఘు పాల్,రాజేష్,క్రాంతి,పున్నాం చరి ,క్రాంతి,అశోక్,శెంకర్,మల్లన్న,తిరుపతి, లక్ష్మి,రవికుమార్ సుజాత ,సర్ణలత, లతోపాటు బాధిత జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 42 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ ఓ, శామ్యూల్ , డిపిఓ



ఆశాలత, డి ఆర్ డి ఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు పుట్ట లింగమ్మ ట్రస్ట్ చేయూత

**జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి**

**నవతెలంగాణ-మల్హర్‌రావు**

నిరుపేద విద్యార్థులకు పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చేయూతనివ్వడం జరుగుతుందని భూపాలపల్లి జిల్లా జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి అన్నారు.సోమవారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మే వరకు మధ్యాహ్న భోజనాన్ని ట్రస్టు ఆధ్వర్యంలో ప్రారంబించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడారు పేద్దపల్లి జెడ్పి చైర్మన్ పుట్ట ఆదేశాల మేరకు నిరుపేద విద్యార్థుల ఆకలిని తీర్చడానికి మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.పేదలకు పౌష్టికహారం అందకపోవడంతో అనారోగ్యానికి గురివుతున్నట్లుగా తెలిపారు. నిరుపేద కుటుంబాలు ఎక్కడ పడవడాల్సిన అవసరం లేదని మదన్న అండగా ఉంటారని భరోసా ఇచ్చారు.విద్యార్థుల కష్టపడి చుదువుతూ ప్రయోజకులుగా ఎదిగి ఇటు తల్లిదండ్రులు, అటు ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడలన్నారు.అనంతరం ప్రభుత్వ ఆరోగ్య కేంద్రములో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని తనిఖీ నిర్వహించారు. పేదలకు వైద్యులు మెరుగైన వైద్యం అందించి,అర్హులైన వారికి కంటి అద్దాలు,మందుల పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, ఎంపిటిసి సభ్యురాలు రావుల కల్పన మొగిలి, పిఏసిఎస్ చైర్మన్ మల్కా ప్రకాష్ రావు, రైతు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు,డైరెక్టర్ రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మంథని మార్కెట్ వైస్



చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, బండి రాజయ్య, కోట రవి, కెవడా పాల్గొన్నారు.

**జెడ్పి చైర్మన్ కు ఘన సన్మానం**

మండల కేంద్రమైన తాడిచెర్లలో సోమవారం భూపాలపల్లి జెడ్పి చైర్మన్ జక్కు శ్రీహర్షిణి విస్తతంగా పర్యటించిన నేపథ్యంలో మొదటిసారిగా మండల పరిషత్ కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా చైర్మన్ కు మండల ఎంపీపీ చింతలపల్లి మల్హర్ రావు, ఎంపిడిఓ నరసింహమూర్తి, తాడిచెర్ల ఎంపిటిసి సభ్యురాలు రావుల కల్పన మొగిలి, ఎంపిడిఓ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.మండల అభివద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా చైర్మన్ ను కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, ఎంపిడిఓ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలి

**కాంగ్రెస్ మండలం అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి**

**నవతెలంగాణ - కాటారం**

ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం మానుకోవాలన్నారు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని ఎస్‌బీఐ ఎదూట నిరసన కార్యక్రమం చేపట్టారు. తన స్నేహితునికి సహాయం చేయాలని ఉద్దేశంతో మోడీ ప్రభుత్వని మండిపడ్డారు. ఆదాని గ్రూపులోచ ఇతర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడులు పెట్టేలా చేసిందని ఆరోపించారు. దీని ఫలితంగా ఎల్ఐసి పెట్టుబడిదారులు 3360 కోట్లు నష్టపోయారు ఎస్బిఐ మరియు ఇతర భారతీయ బ్యాంకులకు ఆదాని గ్రూపు సుమారు 80 వేల కోట్లు బకాయి పడ్డాయన్నారు. ఎస్బిఐ మరియు ఎల్ఐసి సంస్థలని ప్రవేటికరణ చేయాలని మోడీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటున్నారు కావున ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడం కోసం స్థానిక ఎస్బిఐ బ్యాంక్ ఎదురుగా ప్రజల పక్షాన నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతగాని సమ్మయ్య వైస్ మండల మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి టిపిపిసి మెంబర్ కిష్టయ్య మహాముత్తరం పార్టీ అధ్యక్షులు పక్కల సాదువలి మలహార్ మండల పార్టీ అధ్యక్షులు బడితెల రాజయ్య మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దెల రమేష్ డీసీసీ కార్యదర్శి భాస్కర్, కాటారం వైస్ ఎంపీపీ చీర్లా తిరుమల తిరుపతి , మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, సర్పంచ్ పోరమ్ అధ్యక్షులు తెప్పెల దేవేందర్ సర్పంచ్ రఘురాం నాయక్ ఎంపీటీసీ రూప తదితరులు పాల్గొన్నారు.



## బాల్ బ్యాట్మెంటన్ లో రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక

**నవతెలంగాణ-గణపురం**

మండల కేంద్రంలోని మండల పరిషత్ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న కల్లూరి రాజ్ కుమార్. బాల్ బ్యాట్మెంటన్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాచకొండ భాస్కర్ తెలిపారు. అండర్ 14 రాష్ట్ర స్థాయి బాలుర విభాగంలో వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి బాడ్మింటన్ లో ఈ విద్యార్థి ఒక్కడే ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈనెల 10 నుండి 12 వరకు నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతాడన్నారు. ఉపాధ్యాయులు శ్రీదేవి. కోమల,చంద్రమౌళి అభినందించారు.

## రాపల్లికోటలో కార్డన్‌సెర్చ్

**నవతెలంగాణ-మహాదేవపూర్**

మండలం .రాపల్లికొట గ్రామం లో సోమవారంసాయంత్రం కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. మావోయిస్టులు గ్రామాల్లో సంచరిస్తున్నారన్న సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి సీఐ కిరణ్ ఎస్ఐ రాజ్‌కుమార్ మాట్లాడుతూ మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సీసీ కెమెరాలు కూడళ్ళలో ఊరు చివరలలో ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాజక్క సమ్మయ్య ఉపసర్పంచి శ్రీశైలం పాల్గొన్నారు.

## గేదె దూడలకు టీకాలు

**నవతెలంగాణ మహదేవపూర్**

మండలంలో బొమ్మపూర్ సూరారం గ్రామాల్లో సోమవారం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఆవు గేదె దూడలకు వ్యాధి నిరోధక టీకాలను డాక్టర్ మల్లేష్ ఆధ్వర్యంలో వేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# బీసీల రిజర్వేషన్ పెంచాలి

**నవతెలంగాణ -మహాముత్తారం**

బిసిల కుల గణన చేపట్టి బీసీల రిజర్వేషన్లు 27% నుండి 52% పెంచలని బహుజన సమాజ్ పార్టీ మహాముత్తారం మండల అధ్యక్షులు రామగిరి రాజు డిమాండ్ చేశారు. సోమవారం మహా ముత్తరం మండలం యామన్ పల్లి కూడలి వద్ద కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారి ఆదేశాల మేరకు బీసీకుల గణన మరియు బీసీల రిజర్వేషన్లు 52% పెంచాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రామగిరి రాజు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 340 బీసీ కులాల స్థితిగతులను అధ్యయనం చేసి రిజర్వేషన్ కల్పించేందుకు ఉద్దేశించి ఏర్పాటు చేయబడింది. ఆర్టికల్ 340 ఆధారంగా బీసీల రిజర్వేషన్ల అధ్యయనం కొరకు ఏర్పాటు చేయబడిన బిపి మండల్ కమిషన్ నివేదికలను అమలు చేయాలని డిమాండ్ చేశారు . ఐదు శాతం ఉన్న అగ్రకులాల కొరకు బిజెపి ప్రభుత్వం హరిగా హడావిడిగా ఇటువంటి హంగు



ఆర్భాటం లేకుండా 10% రిజర్వేషన్లు కల్పించిందని అటువంటి బిజెపి 56% జనాభా కలిగిన బీసీ కులాల జనాభా గణన చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు అత్యధిక జనాభా కలిగినటువంటి బీసీ కులాల జనాభా గణన జరిపి జనాభా దామాషా ప్రకారం వారికి రాజకీయ రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీల కుర్చీలపై అగ్రవర్ణాల కబ్జా చేశారని 56% ఉన్న బీసీలు రాజకీయ చైతన్యం లేక తమ స్థానాలని అగ్రకులాలకి అవకాశంగా ఇస్తున్నారని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు జనగామ మహేష్, నగేష్, శ్రీకాంత్,ప్రవీణ్,నాగరాజు పాల్గొన్నారు

# నిరుద్యోగ భృతి లేని... ఎన్నికల బడ్జెట్

**నవతెలంగాణ -మహాముత్తారం**

మహాముత్తారం మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలో మాలభేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్ మాట్లాడుతూ.రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని రాష్ట్ర బడ్జెట్ ను పూర్తిగా ఎన్నికల బడ్జెట్ గా రూపొందించారు. రూ. 2 లక్షల 90 వేల 396 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వాస్తవాల్ని మరుగునపరిచారు. గడచిన 8 సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు రాష్ట్ర బడ్జెట్లో ఏ ఒక్కరికి కూడా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేదని సాదాసీదా రైతన్నలకు రుణమాఫీ కూడా పూర్తిగా చేయలేదన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏ ఒక్క నిరుపేదల వర్గాలు కూడా బాగుపడిన దాఖలాలు లేవని గడచిన 8 ఏళ్లలో రాష్ట్ర అప్పులు పెరగడమే కాకుండా నిరుపేద ప్రజల నెత్తిన అనేక ధరల భారం కూడా ఈ టీఆర్ఎస్ ప్రభుత్వం మోపిందన్నారు. సీఎం కేసీఆర్ మాటలు తీరుగానే ఆర్థిక మంత్రి హరీష్ రావు అంకెల గారడీ చేశారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కనీస జీతాలు మరియు ఆసరా పెన్షన్లు ఇవ్వలేని స్థితిలో ఉన్నారన్నారు. ఈ బడ్జెట్ ద్వారా ఇంకేదో అద్భుతాలు చేస్తారనుకోవడం వట్టి భ్రమే అవుతుంద ని పీక కిరణ్ అన్నారు.





## ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించవద్దు

**జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

సమస్యలను పరిష్కరించాలని వచ్చే బాధితుల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించవద్దని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ జె. సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దివాస్ కార్యక్రమంలో 16 మంది బాధితుల నుంచి ఎస్పీ సురేందర్ రెడ్డి పిర్యాదులు స్వీకరించి, ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితుల సమస్యలకు సానుకూలంగా స్పందించి, ప్రతి కేసు విషయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఇవాల్టి ప్రజాదివాస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, ఆస్తితగాదాలు, భూ పంచాయతీలు, మరియు ఇతరత్రా ఫిర్యాదులు రాగ, వాటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి నిర్దేశించిన గడువులోగా సమస్యలను పరిష్కరించాలని పోలీసు అధికారులను ఎస్పి ఆదేశించారు.



## జర్నలిస్టులకు అండగా ఉంటాం

**టీయుడబ్ల్యూ జే రాష్ట్ర కార్యదర్శి తడక నారాయణ**

**నవతెలంగాణ-భూపాలపల్లి**

మా ఇండ్ల స్థలాలు మాకు ఇవ్వాలని డిమాండ్ చేస్తు రిలే దీక్షలు చేస్తున్న జిల్లా జర్నలిస్టులకు టీయుడబ్ల్యూజె అండగా ఉంటుందని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి తడక రాజనారాయణ భరోసా ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇచ్చిన ఇండ్ల స్థలాలపై కలెక్టర్ ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా జిల్లా కేంద్రంలో నీ జర్నలిస్టు కాలనీ వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. సోమవారం రిలే దీక్షలను టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి రాజ్ నారాయణ ప్రారంభించి, వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలను వెనక్కి తీసుకోవడానికి ప్రయత్నించాడాన్ని తీవ్రంగా ఖండించారు. సమాజ అభివద్ధి కోసం పాటుపడుతున్న కలం కార్మికులపై కక్ష సాధింపు చర్య తగదన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన ఇళ్ల స్థలాలను తిరిగి వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఈ పోరాటం విజయవంతం అయ్యే వరకు టియుడబ్ల్యూజే వెంట ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇదే సమయంలో జిల్లా ఫోటో జర్నలిస్టుల సైతం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత జర్నలిస్టులతో పాటు జిల్లా జర్నలిస్టులు పాల్గొన్నారు.

**ఫోన్లో సంఘీభావం తెలిపిన అల్లం నారాయణ...**

మా ఇండ్ల స్థలాలను మాకే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత ఐదు రోజులుగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జర్నలిస్టులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు ప్రెస్ అకాడమీ చైర్మన్ , టీయూడబ్ల్యూ జే హెచ్ 143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సార్ ఫోన్లో సంఘీభావం తెలిపారు. జర్నలిస్టులు చేస్తున్న దీక్షలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు జర్నలిస్టుల వెంట ఉంటామని భరోసా ఇచ్చారు. సమస్య పరిష్కారం అయ్యే విధంగా స్థానిక ఎమ్మెల్యే, ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో పాటు ,మంత్రి దృష్టికి తీసుకొని వెళ్తామని హామీ ఇచ్చారు.



## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

**నవతెలంగాణ-రేగొండ**

మండలంలోని పెద్దంపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని జయశంకర్ జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ శ్రీరామ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి, అక్కడే ఉన్న లబ్ధిదారులతో మాట్లాడారు. అవసరమయ్యే వారికి తక్షణం రీడింగ్ గ్లాస్‌లు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రిస్క్రిప్షన్ అద్దాలు అవసరమయ్యే వారి వివరాలను యాప్‌లో నమోదు చేసినట్లైయితే 15 రోజుల్లోగా లబ్దిదారులకు అందుతాయన్నారు. పరీక్షల కోసం వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుల ప్రియాంక రత్నాకర్, వైద్యాధికారి హిమా బిందు, డాక్టర్ రఘురాం రావు, సిహెచ్ఓ లింగారెడ్డి, సూపర్వైజర్ రాము, ఏఎన్ఎంలు యాదలక్ష్మి లత, ఆశలు, రజిత, స్వప్న, జరీనా, తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను పరామర్శించిన నాయకులు

**నవతెలంగాణ-గణపురం**



తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను సోమవారం ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ పరామర్శించారు. జ్ఞానేశ్వర్ తల్లి మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ముదిరాజ్ నాయకులు హైదరాబాద్ కు వెళ్లి పరామర్శించినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అల్లం స్వామి ముదిరాజ్, మత్స్య శాఖ అధ్యక్షులు నీరటి రాజు ముదిరాజ్ సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలి

**ప్రాజెక్టు వల్ల నష్టపోయినా రైతుల ఆదుకోవాలి**

**బీజేపీ రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**నవతెలంగాణ-మహదేవపూర్**


మహాదేవపూర్ మండలంలో సోమవారం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా కాలేశ్వరం,కన్న పెల్లి, బీర సాగర్ గ్రామాలలో సునీల్ రెడ్డి ఇంటి ఇంటికి తిరుగుతూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామ లలో జెండాలను ఆవిష్కరణ చేస్తూ , బైక్ ర్యాలీ లు తీశారు కన్నె పల్లి గ్రామం లో సుమారు 50 యువకులు సునీల్ రెడ్డి సమక్షంలో బీజేపీ పార్టీ లో చేరారు, అనంతరం మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు లోని కీలకమైన కన్నెపల్లి పంప్ హౌస్ నిర్మాణం కొరకు కన్నెపెల్లి గ్రామంలోని రైతులు తమ విలువైన భూములను ఇచ్చారు ఎకరానికి ఐదు లక్షలు నష్టపరిహారం చెల్లించి తమ భూములను లాక్కొని రైతులను విస్మరిస్తున్న ఈ ప్రభుత్వం ఇక్కడ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, కాటారం మహాదేవపూర్ మలహర్, మహా ముత్తారం మండలాల్లోని సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు అందించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకం చేపట్టడం జరిగింది ఇప్పటివరకు ఆ ప్రాజెక్టు నిర్మించకపోవడం శోచనీయమని అన్నారుతక్షణమే త్వరితగతిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు , మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాం రెడ్డి, యాత్ర ప్రముఖ్ వెన్నంపెల్లి పాపయ్య ,మంథని నియోజకవర్గ ప్రబరి కాటంగురి అనిల్ రెడ్డి , మండల అధ్యక్షుడు సిరిపురం శ్రీమన్నారాయణ, యాత్ర సహ ప్రముఖ్, దుర్గం తిరుపతి, మండల ఇంచార్జ్ ఉడుముల విజయ రెడ్డి, వివిధ మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, మల్కా మోహన్ రావ్, పిలుమరి సంపత్, పార్లమెంట్ ఐటీ సెల్ కన్వీనర్ భీమారపు సంపత్ పాల్గొన్నారు.

## కుట్టు మిషన్‌ల వితరణ





నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లియో క్లబ్ జనగామ మిలియన్ ఆధ్వర్యంలో సోమవారం కుట్టు పని చేసుకో జీవితాన్ని గడుపుతున్న తౌడు కృష్ణవేణి, మాధవి అనే మహిళలకు కుట్టు మిషన్ బహుకరించారు. స్థానిక వీవర్స్ కాలనీకి చెందిన లయన్స్ క్లబ్ ప్రతినిధి శ్రీరామ్ శ్రీనివాస్, సంధ్యారాణి దంపతుల కుమారుడు శ్రీరాం రామ్ తేజ పుట్టినరోజు సందర్భంగా ఈ కుట్టు మిషన్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ రీజియన్ చైర్మన్ ఏనుగు నర్సిరెడ్డి, పైరు వెంకటేశ్వర్లు, శ్రీరాం రవితేజ, బొంతపల్లి నాగరాజు, శ్రీనివాసు, శ్రీరాం రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.









## అందుబాటులో సదరం స్లాట్ బుకింగ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివృద్ధి, జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో వికలాంగుల నిర్ధారణ కోసం నిర్వహించే సదరం క్యాంపు కోసం స్లాట్లు నేడు అందుబాటులో ఉంటాయని డిఆర్డిఏ పిడి రాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న శారీరక వికలాంగులకు 60 మంది, 14న శారీరక వికలాంగులకు 60 మంది రెన్యువల్, 21న ఆర్థో కొత్తవి 30, 30 రెన్యూయెల్, మొత్తం 90 మందికి కొత్తవి, 90 మందికి రెన్యువల్, వినికిడి లోపం ఉన్నవారికి 40 కొత్తవి, 10 రెన్యువల్ మొత్తం 50 మందికి స్లాట్‌లు అందుబాటులో ఉంటాయని, ఈ నెల 7న మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లాలోని మీసేవ కేంద్రాల్లో స్లాట్‌లు బుక్ చేసుకొని రసీదు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, ఆసుపత్రి మెడికల్ రిపోర్ట్స్, ఎక్స్రే రిపోర్టులతో సూచించిన తేదీలలో హాజరుకావాలని ఆయన సూచించారు.

## ప్రజల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెడుతున్న మోడీ

### ఎస్బిఐ ఎదుట కాంగ్రెస్ ధర్నా



నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల ద్వారా అదానీ గ్రూపులో పెట్టుబడి పెట్టి దేశ ప్రజల ఆత్మగౌరగాలని తాకట్టు పెడుతోందని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్బిఐ ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజీ, టీపీసీసీ అధికార ప్రతినిధి ధర్మ సంతోష రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి తదితరులు మాట్లాడుతూ భారత్ జూడో యాత్రతో దేశాన్ని ఏకం చేయడానికి రాహుల్ గాంధీ ప్రయత్నిస్తుంటే, మోడీ దేశాన్ని ప్రైవేటు సంస్థలకు తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. అదానీ సంస్థలలో ఎల్ఐసి, ఎస్బిఐ ఇతర ప్రభుత్వ సంస్థల ద్వారా బలవంతంగా పెట్టుబడులు పెట్టించిన బిజెపి ప్రభుత్వం అదానీ సంస్థలు స్టాక్ మార్కెట్ వల్ల నష్టపోవడంతో దాని ఫలితంగా ఎల్ఐసి పెట్టుబడిదారులకు సుమారుగా 3400 కోట్ల రూపాయలు నష్టపోయారని చెప్పారు. ఎస్బిఐ ఇతర బ్యాంకుల ద్వారా అదాని గ్రూపులో పెట్టుబడి పెట్టడం ద్వారా సుమారు 80 వేల కోట్ల రూపాయలు బ్యాంకులకు బాకీలు పడ్డారని ఎద్దేవా చేశారు. పేద మధ్యతరగతి ప్రజల సొమ్మును, ఈ దేశాన్ని అదాని, అంబానీ కంపెనీలకు తాకట్టు పెట్టిందని ధ్వజమెత్తారు. ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో దేశాన్ని అదాని, అంబానీ కంపెనీలకు అమ్మేసినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర కోఆర్డినేటర్ కర్రి రాజశేఖర్, జిల్లా నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు మాజీద్, కిసాన్ సెల్ జనగామ మండల అధ్యక్షుడు రాజిరెడ్డి, జనగామ మండల వైస్ ప్రెసిడెంట్ నారాయణ, మల్లారెడ్డి, బిరు నరసింహులు, పిట్టల రాజు, ఏదునూరు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఎదుట కాంగ్రెస్ నిరసన

### డీసీసీ అధ్యక్షుడి అరెస్ట్



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక జీవిత బీమా సంస్థ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్యుల కష్టార్జిత పొదుపు ఖర్చుతో అదానీ గ్రూపులో ఎల్ఐసి, ఎస్బిఐ తదితర ప్రభుత్వ రంగ బ్యాంకులను బలవంతంగా పెట్టుబడి పెట్టేలా చేసిందని ఆరోపించారు. ఫలితంగా 39 కోట్ల మంది పాలసీదారులు 33,060 కోట్ల రూపాయలు నష్టపోయారని, బ్యాంకులకు అదానీగ్రూపు భారీఎత్తున బకాయి పడ్డాయని ఆరోపించారు. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తితో గాని పార్లమెంట్ జాయింట్ కమిటీతో గాని విచారణ చేయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకం కాదని, బిలియనీర్లకు ప్రయోజనం చేకూర్చే విధానాలకు మాత్రమే వ్యతిరేకమని చెప్పారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న జంగా రాఘవరెడ్డితో పాటు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. రాఘవరెడ్డిని పోలీస్ స్టేషన్‌కు తరలించి అనంతరం సొంత పూజీతపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురునాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర దొంగల ముఠా సభ్యుడు అరెస్ట్



నవతెలంగాణ-లింగాలగణపురం

అంతరాష్ట్ర దారిదోపిడీ దొంగల ముఠా సభ్యుణ్ణి అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు స్టేషన్ ఘన్‌పూర్ ఏసీపి రఘు చందర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 23న మండలంలోని నెల్లుట్ల వడ్డెర కాలనీ ఓ లాయర్ ఇంట్లో దొంగతనానికి పాల్పడిన ఉత్తర ప్రదేశ్ సభ్యుడు ఏ-5 నిందితుడు సోనూసింగ్ చౌహాన్ అలియాస్ సంగ్రహామ్ సింగ్‌ను అరెస్ట్ చేసి ఒక సెల్ ఫోను,1.5 తులాల బ్రాస్లెట్‌ను రికవరీ చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. రఘునాథ్ పల్లి సిఐ సంతోష్ ఎస్సై ప్రవీణ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వారం రోజులుగా నిందితుల కోసం గాలించి పట్టుకోవడం జరిగింది అన్నారు. దోపిడీలో పాల్గొన్న ఎనిమిది మందిలో ఇప్పటికి ఇద్దరిని అరెస్టు చేసినట్లు మిగతావారి కోసం చర్యలు చేపడుతున్నామన్నారు. వీరి పై చాలా దొంగతనాలు నమోదు అయినట్లు తెలిపారు.పత్తిమిల్లులో కూలీలు సమకూర్చే వచ్చిన వారిని ఇతర రాష్ట్రం నుండి మిల్లులకు పనికి వచ్చిన వారి పూర్తి వివరాలు సేకరించడంతోపాటు వారిపై ప్రత్యేక నిదా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ సీఐ సంతోష్, ఎస్ఐ ప్రవీణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి


### కలెక్టరేట్ ఎదుట సేవాలాల్ సేన నిరాహార దీక్ష



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సేవాలాల్ జయంతిని గుర్తించి సెలవు దినంగా ప్రకటించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సేవాలాల్ సేన ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షలకు సిపిఎం, కాంగ్రెస్, బిజెపి తదితర రాజకీయ పార్టీల నేతలు సంఘీభావం ప్రకటించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముందుగా దీక్షలను ప్రారంభించి ప్రసంగించారు. సేవాలాల్ జయంతి ఉత్సవాలకు ప్రతి జిల్లాకు పది లక్షల రూపాయలు కేటాయించాలని, గిరిజనులకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధన కోసం ఎస్టి కమిషన్ ఏర్పాటు చేయాలని, గిరిజనులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం పది లక్షల రూపాయలు అందివ్వాలని, గిరిజన బంధును ప్రకటిస్తూ జీవోను విడుదల చేయాలని, గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జంగా రాఘవరెడ్డి శిబిరానికి వచ్చి మద్దతు ప్రకటించారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత రెడ్డి మద్దతు ప్రకటించి దీక్షలను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ శంకర్ నాయక్, ఉపాధ్యక్షులు భుక్య రాజు నాయక్, భానోతు సజన్ నాయక్, అనిల్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ ఏవో మన్సూరికి వినతిపత్రం అందజేశారు.

## పోడు భూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలి



నవతెలంగాణ-గంగారం

ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న పోడు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పట్టాలు వెంటనే ఇవ్వాలని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా గంగారం కొత్తగూడెం మండలాల కార్యదర్శి పూనం ప్రభాకర్ సోమవారం నాడు డిమాండ్ చేశారు.ఆదివాసి పోడు వన సంరక్షణ సమితి పోరాట వేదిక పిలుపులో భాగంగా గంగారం ఎమ్మార్వో ఆఫీస్‌లో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కుర్చీ వేసుకొని పోడు రైతులకు పట్టాలు ఇస్తానని చేసిన వాగ్దానం ఏమైందని ఆయన ప్రశ్నించారు. మంత్రుల సబ్ కమిటీ ముఖ్యమంత్రి హామీలు నీటి మీద రాతలని అని ఎద్దేవా చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం వన సంరక్షణ సమితి చట్టం 2022 సవరణ పేరుతో చేస్తున్న ప్రయత్నాలు ఏజెన్సీ ప్రజలను మరింత దుర్భర దారిద్రనికి గురి చేస్తుందని అన్నారు.కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఆదివాసి గిరిజన వ్యతిరేక విధానాలను ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోకపోతే ప్రతిఘటన తప్పదు ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ల్యాదల్ల రాజు,రైతు సంఘం నాయకులు రామారావు, వెంకటయ్య పొట్టయ్య, నాగేశ్వరరావు, సతీష్ పాల్గొన్నారు.

## ప్రజల ఆర్జీలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య





నవతెలంగాణ-ములుగు

ప్రజల నుండి వివిధ సమస్యలపై వచ్చిన ఆర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ ఎల్బి ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వైవి గణేష్ లతో కలసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (11 ) దరఖాస్తులు రాగా భూ సంబంధిత రెవెన్యూ సమస్యలు(10), ఇతర శాఖలకు సంబంధించి (1) అర్జీలు స్వీకరించడం జరిగింది. ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని, తిరస్కరించిన పక్షంలో తిరస్కరణకు గల కారణాలను వివరంగా తెలుపుతూ అర్జీదారునికి అందజేయాలని అధికారులను కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలోని కొమురం భీం ఎస్టీ ఇసుక క్వారీ గ్రామంలో 120 కుటుంబాలలో ఒక కుటుంబం మాత్రమే మ్యాక్స్ సొసైటీ కావాలని కోరుతున్నట్లు తెలిసిందని, రమణక్కపేటలో మరొక క్వారీని మంజూరు చేయొద్దని గ్రామస్తులు దరఖాస్తు చేసుకున్నారు. కల్లెపు రాజయ్య తండ్రి లచ్చయ్య వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామం ఎస్సీ కులస్తుడని 1650 సర్వే నెంబర్‌లో మా తాతగారి పేరున 17 గుంటల స్థలం ఉన్నదని అది మా పేరు మీద చేయాలని దరఖాస్తు చేసుకున్నారు.అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు వెలుగు అటెండెన్స్ యాప్‌లో సిబ్బంది ప్రతిరోజు హాజరు నమోదు చేస్తున్నారా లేదా పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రమాదేవి, జిల్లా పరిషత్ సీఈవో ప్రసూనరాణి, డిఆర్డిఓ నాగపద్మజ,ఏటిడీఓ దేశీరామ్, డిఎంహెచ్ఓ అల్లెం అప్పయ్య,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎం.ప్రకాష్, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి పెద్దిరెడ్డి భాగ్యలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఎస్.లక్ష్మణ్, టి.రాజ్ కుమార్, ఎల్డీఎం, డిసి ఓ సర్దార్ సింగ్, డిఇఓ పాణి,ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి, ఎస్సీ కార్పొరేషన్ అధికారి టి.రవి, డిసిఎస్ ఓ.అరవింద్ రెడ్డి, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి**

**అధికారులకు అదనపు కలెక్టర్ ఆదేశం**

**జనగామ కలెక్టరేట్** : ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం (గ్రీవెన్స్ డే సందర్భంగా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఆయన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై పరిష్కార కోసం విన్నవించేందుకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించి దరఖాస్తు దారులకు తెలియజేయాలని చెప్పారు. పెండింగ్ దరఖాస్తులపై జిల్లా అధికారులకు సూచనలు చేస్తూ తమ పరిధిలో లేని దరఖాస్తులకు పరిష్కారం దిశగా వారికి సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 30తో పాటు వివిధ శాఖలకు కలిపి మొత్తం 50 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్లు అధికారిణి కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాల అధికారి మనసురీరి, జిల్లా అధికారులు జయంతి, రోజా రాణి, సంధ్యారాణి, లత, కిరణ్ కుమార్, రవీందర్, కొర్నెలియస్, వెంకన్న గోపాల్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చిల్పూర్ ఆలయ ఆదాయం రూ. 7.98లక్షలు

### మరికొన్నింటికి టెండరు వాయిదా



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలంలో వెలిసిన శ్రీ బుగులు వెంకటేశ్వర ఆలయంలో వివిధ దుకాణాల సముదాయాలను నిర్వహించేందుకు గానూ సోమవారం వేలం పాట నిర్వహించగా రూ.7లక్షల 98వేలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఈఓ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యేడాది ఏప్రిల్ నుంచి మార్చి 2024వరకు, ఆలయ పరిధిలో ఏడాది పాటు పూజా సామాగ్రి,గండ దీపం నూనె సేకరించుకునే హక్కును పాట దారుడు పాలకుర్తి వాసి పుట్ట ఆంజనేయులు, సీల్డ్ కవర్ ద్వారా బహిరంగ వేలం పాట దక్కించుకున్నారని, అంగడి పశు విక్రయ రహదారి, దుకాణ పన్నుల వసూలు హక్కు, గతానికి కంటే, మొక్కుబడి వస్త్రాలు, కొబ్బరి ముక్కలు, తలనీలాలు పోగు చేసుకొను హక్కును టెండర్ షెడ్యూల్ కోసం ఎవరు రానందున వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉద్దేమారి రాజ్ కుమార్ దేవాదాయ ధర్మాదాయ శాఖ, టెండర్ల పర్యవేక్షణ అధికారి శేఖర్, ఎస్సై బొల్లం వినయ్, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు.

## హత్ సే హత్ జోడో యాత్రను విజయవంతం చేయాలి

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

ఏఐసీసీ, టీపీసీసీ మార్గదర్శకంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హత్ సే హత్ జోడో యాత్రను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని, ప్రజలందరూ మద్దతు అందించి విజయవంతం చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర కోరారు. సోమవారం నియోజక వర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. పార్టీ ఆదేశానుసారం మోడీ సర్కారు అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలపై ముందుగా డివిజన్ కేంద్రంలోని ఎల్ఐసీ, ఎస్బీఐ కార్యాలయాల ఎదుట నిరసనలు చేపట్టారు. అనంతరం ఇందిర మాట్లాడుతూ ములుగు జిల్లాలో రాష్ట్ర ఇలవేల్పైన శ్రీ సమ్మక్క, సారలమ్మను దర్శించుకుని హత్‌సే హత్‌జోడో పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. 60 రోజులు సాగే ఈ యాత్ర ములుగులో మొదలై మహబూబ్‌బాద్ మీదుగా సాగుతుందని, ఈ మేరకు ప్రతీ గడపను తడుతూ ప్రజల జీవన స్థితగతులను అడిగి తెలుసుకొనున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచిన తర్వాత కాంగ్రెస్ అందించబోయే ప్రజానుకుల సంక్షేమ పథకాలు తెలియజేస్తూ, ప్రతీ ఇంటిని సందర్శించనున్నట్లు తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలకులకు, ప్రశ్నించే గొంతుకై, అధికార దుర్మార్గపు పాలన నుంచి విముక్తికై యువనేత రేవంత్ సాగుతున్నారని, ప్రజలంతా సంపూర్ణ మద్దతు అందించి జోడో యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, డీసీసీ డైరెక్టర్ చింత ఎల్లయ్య, సింగపురం వెంకటయ్య, నాగయ్య, మండల మహిళా అధ్యక్షురాలు చింత జ్యోత్స్న, రఘునాథపల్లి ఎంపిపి వరలక్ష్మి, మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, నారగోని పద్మ, ఐలపాక శ్రీను, మారపాక వసంత్, సోషల్ మీడియా ఇంచార్జీ రడపాక రాజ్ కుమార్, నియోజక వర్గ మండలాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

మండలంలో చాగల్ గ్రామానికి చెందిన గాండ్ల వీరయ్య(90) మరణించగా, సోమవారం జిల్లా కబడ్డీ అసోసిషన్ జిల్లా అధ్యక్షుడు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పోగుల సారంగపాణి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుని కుమారుడు కుమారస్వామిని ఓదార్చి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల నర్సయ్య మనోహర్, నర్సింగం, రమేష్, రవీందర్, గాండ్ల శ్రీను,అజయ్, కొమురయ్య, చేపూరి ప్రభాకర్. బిఆర్ఎస్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్ ముందు సీపీఎం పార్టీ ధర్నా

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలో సోమవారం సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సబ్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్, గుండెబోయిన రాజు మాట్లాడుతూ కరెంటు ఎప్పుడు వచ్చేది ఎప్పుడు పోయేది రైతులకు తెలియడం లేదు అన్నారు. విషయం పై విద్యుత్ అధికారులను అడిగిన తమకేం తెలియనట్లు నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మాత్రం 24 గంటలు కరెంటు రైతులకు ఉచితంగా ఇస్తున్నామని చెబుతున్నప్పటికీ ఆ పరిస్థితి గ్రామాల్లో లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నాణ్యమైన త్రీ ఫేస్ విద్యుత్తును రైతులకు పగటిపూట నిరంతరాయంగా షిఫ్ట్ లేకుండా ఒకేసారి ఇవ్వాలన్నారు. విద్యుత్ లైన్ల కింద చెట్లు పెరిగి లైన్లకు తగులుతూ ట్రాన్స్ఫారంలో ఫీజులు తరచుగా పోతున్నాయి అన్నారు. ఓవర్ లోడ్ ఉన్న ప్రదేశాల్లో అదనంగా ట్రాన్స్ఫార్మర్లు బిగించి ఓవర్ లోడ్‌ను నియంత్రించాలన్నారు. లేనిపక్షంలో రైతులందరికీ సమీకరించి దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వేల్పుల చిన్న రాములు, పెద్ద రాములు యాదవ్, నక్క యాకయ్య, ఎండి షబానా, రోజ, గంగరాజు, ఎర్ర రవి, శాంతం సమ్మయ్య, ఆర్ రజిత, లక్ష్మి రోజా, తదితరులు పాల్గొన్నారు.





## టీపీసీసీ రేవంత్ రెడ్డికి ఘనస్వాగతం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

హాథ్ సే హాథ్ జూడో అభియాన్ యాత్రలో భాగంగా మేడారం వెళ్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి నియోజక వర్గ కేంద్రంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రతో ప్రజలకు మేలు కలుగుతుందని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న ప్రభుత్వాలను ప్రశ్నించే గొంతుకై, అధికార దుర్మార్గపు పాలన నుంచి విముక్తి కోసం యువనేత రేవంత్ సాగుతున్నారని అన్నారు. ప్రజలంతా సంపూర్ణ మద్దతు అందించి జోడో యాత్రను విజయవంతానికి సమ్మక్క సారలమ్మ దేవతలకు ప్రత్యేక పూజలు జరిపినట్లు ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కొలిపాక సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోనెల ఎల్లయ్య సమ్మయ్య, నాగబండి సంతోష్, నియోజక వర్గ యువజన ఇంచార్జీ నీల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-పాలకుర్తి

టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర మేడారం నుండి ప్రారంభం కావడంతో సోమవారం పాలకుర్తి మండలంలోని కాంగ్రెస్ నాయకులు సంఘీభావంసంఘీభావం పలికేందుకు తరలి వెళ్లారు. పాదయాత్రకు సంఘీభావం ప్రకటించేందుకు తరలి వెళ్లిన వాహనాలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, టిపిసిసి మాజీ కార్యదర్శి గంగు కృష్ణమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు గడ్డం యాక సోమయ్య, కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, జలగం కుమార్, నలమాస రమేష్ గౌడ్, ఎండి సలీం, కొమ్మోజు సోమన్న, ఘనగాని రాజేందర్ గౌడ్, కూస భాస్కర్ రెడ్డి, కడుదుల ప్రభాకర్, కడుదుల విష్ణువర్ధన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు బైకాని ఐలేష్ యాదవ్, లావుడియా భాస్కర్ నాయక్, గాదెపాక భాస్కర్, బైరు భార్గవ్, హరీష్, గోనె దామోదర్ రెడ్డి, మెరుగు ఉప్పలయ్య, కమ్మగాని రామచంద్రం గౌడ్, కమ్మగాని నాగన్న, గాదెపాక శ్రీధర్, బానోతు రమేష్ నాయక్, ధరావత్ సురేష్ నాయక్, గుగ్గిళ్ళ ఆదినారాయణ, పులి గణేష్‌లతో పాటు కార్యకర్తలు తరలి వెళ్లారు.


## బొడ్రాయి ప్రతిష్టాపనకు మూడు లక్షలు విరాళం



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని కల్వల గ్రామంలో ఈనెల 14, 15, 16, 17 తేదీలలో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమానికి కల్వల సర్పంచ్ ఘంట సంజీవరెడ్డి రూ. 316000 విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పెరుమాండ్ల ఎల్ల గౌడ్, చింతనూరి వెంకన్న, గంట అశోక్ రెడ్డి, గంట బాలకృష్ణారెడ్డి, మోడం రవీందర్ గౌడ్, ఏదునూరి శ్రీనివాస్, మాందాటి వెంకటరెడ్డి, గంట రామ్మోహన్ రెడ్డి, గండి శ్రీనివాస్, సింగంశెట్టి ఏకాంతం, పెద్దగాని రవి తదితరులు ఉన్నారు.

## సీఐటీయూ పోరాట ఫలితంగా కార్మికుల వేతనాలు పెంపు



నవతెలంగాణ-గార్ల

సిఐటియు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు నిర్వహించిన పోరాటాల ఫలితంగా ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచిందని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక మంగపతి రావు భవనంలో సోమవారం నారగోని రేణుకా అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన పోరాటాలతో స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం 3 వేల రూపాయల వేతనాలు పెంచుతూ జీవో నెంబర్ 8ను విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్మికులు వేతనాల పెంచాలని ఎన్నో దఫాలుగా ఎంఈవో, డిఈవో కార్యాలయాల ముందు ధర్నాలతోపాటు ఛలో హైదరాబాద్ కార్యక్రమాలు చేపట్టిందని గుర్తు చేశారు. అసెంబ్లీలో ప్రకటించిన వేతనాలు పెంపు తక్షణమే అమలు చేయాలని సియం కేసీఆర్ ను కోరారు. ఈ నెల 8న జిల్లా కేంద్రంలో జరిగే మిడ్ డే మీల్స్ వర్కర్స్ విస్తత స్థాయి సమావేశానికి మధ్యాహ్న భోజన కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మధ్యాహ్న భోజన కార్మికులు పద్మ, నాగమణి, అనసూయా, విజయ, పద్మ, సావిత్రి, రమా దేవి, అలివేలు, కళమ్మ, సరిత, నాగమణి ,కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి


### జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ-ములుగు

ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ యస్ క్రిష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కలక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ ప్రతిపాదించిన ఇసుక రీచ్ లను వాజేడు మండలం 3, వెంకటాపురం మండలం 7 ఇసుక రిచులను తెలంగాణ మైనింగ్ రూల్స్ ప్రకారం డి ఎల్ ఐ సి ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి త్వరితగతిన నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఇసుక పర్మిషన్ వివరాలను అటవీ శాఖ వారిని పంపి వారి నుండి క్లియరేన్సు సూచనలు తీసుకోవాలని అయన అన్నారు.ఈ సమావేశంలో డిఎఫ్ ఓ కిష్ట గౌడ్, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ మైనింగ్ రామాచారి, టిఎస్ ఎండిసి పిఒ ఎల్లయ్య, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా భూగర్భ వనరుల శాఖ అధికారి ఎం శ్రీనివాస రావు, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ విశ్వప్రసాద్, ఇరిగేషన్ ఎ ఈ ఈ శ్రీనివాస రావు, తహసిల్దార్లు శ్రీనివాస్, సంజీవ , లక్ష్మణ్ , వెంకటస్వామి, నాగరాజు, పేస కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా మైనార్టీ సెల్ ఇంచార్జ్‌గా కాజా పాషా



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా భారత రాష్ట్ర సమితి జిల్లా మైనారిటీ సెల్ ఇన్చార్జిగా ఎటునాగారం మండలానికి చెందిన ఖాజా పాషాను నియమిస్తున్నట్లు జిల్లా, నియోజకవర్గ ఇన్చార్జ్, ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ సోమవారం తెలిపారు. మలి విడత తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ సాధన కోసం,పార్టీ పటిష్టతకు శక్తివంతన లేకుండా పాటుపడినందుకు గుర్తించి ఆయనకు ఈ బాధ్యతను అప్పగించడం జరిగిందని జెడ్పీ చైర్మన్ అన్నారు.మైనార్టీ విభాగం ప్రతిష్టతకు కృషి చేయాలని ఆయనకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం మునారిటీల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి అందేలా చూడాలని సూచించారు.

## అంతర్గత రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### జడ్పీ చైర్మన్ జగదీష్



నవతెలంగాణ-ములుగు

గ్రామీన ప్రాంతాలలోని అంతర్గత రోడ్లను అభివృద్ధి పరిచి ప్రజా రవాణా సౌకర్యాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ములుగు జడ్పీ చైర్మన్ జగదీశ్వర్ అన్నారు. సోమవారం ఆయన తన స్వగ్రామమైన మల్లంపల్లిలో ఉపాధి నిధుల నుండి ఏర్పాటు చేస్తున్న 70 లక్షల రూపాయల విలువగల సిసి రోడ్లకు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీటీసీ ప్రభాకర్, స్థానిక సర్పంచ్ కుమారస్వామి, బిఆర్ఎస్ గ్రామశాక అధ్యక్షులు సంతోష్,హరినాథ్, ద్రోణాచారి,మల్లారెడ్డి,రాజు యాదవ్,మొగిలి,మాచర్ల రవి, రెనుకుంట్ల సురేష్, రాజయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా



నవతెలంగాణ-ములుగు

ములుగు మండలం జంగాలపల్లి గ్రామానికి చెందిన గట్ల లక్ష్మి సంవత్సరికం కార్యక్రమానికి సబ్ రిజిస్టర్ తస్లీమా సోమవారం హాజరై కుటుంబసభ్యులను పరామర్శించి, చిత్ర పటానికి నివాళులర్పించి, సంతాపం వ్యక్తం చేశారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్టు, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.

## గట్టమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్న రేవంత్ రెడ్డి





నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని జాకారం పరిధిలో గల గట్టమ్మ తల్లిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్కతో కలిసి తల్లినీ దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు మల్లు రవి, చపతి కిరణ్, ఎమ్మెల్యే పోదెం వీరయ్య, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనిత, టిపిసిసి సభ్యులు కూచన రవళి, పైడాకుల అశోక్, మల్లాడి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల్ల కుమార స్వామి, జిల్లా యూత్ అధ్యక్షులు బానోతు రవిచందర్, మండల పార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రమౌళి, పిఎసిఎస్ అధ్యక్షులు సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి,లాల్‌పాషా, కాంగ్రెస్ పార్టీ ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను సక్రమంగా చేపట్టాలి


### అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ దోనుక ఉప్పలయ్య


నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

ఉపాధి హామీ పనులను గ్రామీణ ప్రాంతాల్లో పకడ్బందీగా నిర్వహించాలని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య, ఎంపీటీసీ-1 దోనుక ఉప్పలయ్యలు అన్నారు. సోమవారం మండలంలోని అమ్మాపురం గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ యాకయ్య, ఎంపీటీసీ ఉప్పలయ్యల చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కార్డు కలిగి ఉన్న కూలీలకు చేతినిండా పని కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సూచనల మేరకు ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా ప్రతి రోజు కూలీ పనులకు వెళ్లి, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల హాజరు శాతాన్ని పెంచుతూ పనుల్లో నాణ్యతకు చర్యలు తీసుకోవాలని, రాబోయేది ఎండాకాలం దృష్ట్యా కూలీలకు ఎండ తీవ్రత నుండి ఉపశమనం కొరకు మంచినీరు, మజ్జిక కల్పించి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ గూడెల్లియాకయ్య, ఉపాధి కూలీలు మార్క దేవేంద్ర, కిన్నెర సుశీల, రేణుక, లక్ష్మయ్య ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.









## భావితరాలకు గోసంపదను అందించాలి

నవతెలంగాణ-పెద్దవంగర



భావితరాలకు గో సంపదను అందించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్, కొమురాం భీమ్ జిల్లా గోరక్ష సమితి అధ్యక్షురాలు దుర్గం రోజా అన్నారు. సోమవారం అవుతాపురం గ్రామంలో మహేశ్వరి గోశాల ఆధ్వర్యంలో సర్పంచ్ సలిదండి మంజులతో కలిసి రైతులకు లేగ దూడలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నానాటికి పశుసంపద అంతరించిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గోసంతతి వృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు. రైతులు గోసంపదను వృద్ధి చేసుకోవడంపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో గోశాల ప్రతినిధి కిరణ్ భాస్కర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎన్నికల బడ్జెట్‌గా రాష్ట్ర బడ్జెట్ : సీపీఐ ఎంఎల్

నవతెలంగాణ-పాలకుర్తి

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర బడ్జెట్‌ను పూర్తిగా ఎన్నికల బడ్జెట్‌గా రూపొందించారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు. రాష్ట్ర ఎన్నికల బడ్జెట్ పట్ల సోమవారం ఆయన మాట్లాడుతూ రూ. 2 లక్షల 90 వేల 396 కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వాస్తవాల్ని దాచి పెట్టారని అన్నారు. బడ్జెట్ అంతా మేడిపండు చందంగా మారిందని. అప్పులు రెట్టింపు అవుతాయి తప్ప ప్రయోజనం లేదన్నారు.సీఎం కేసీఆర్ మాటల తీరుగానే ఆర్థిక మంత్రి హరీష్‌రావు అంకెల గారడీ చేశారని. ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఎన్నికల్లో ఎందుకు బడ్జెట్ను రూపొందించి ప్రవేశపెట్టారన్నారు. గత 8 ఏళ్ల కాలంలో ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలు ప్రత్యక్షంగా చూశారని. ఈ బడ్జెట్‌తో ఇంకేదో అద్భుతాలు చేస్తారనుకోవడం వట్టి భ్రమే అవుతుందని అన్నారు.

# అంకెల గారడిగా తెలంగాణ వార్షిక బడ్జెట్

### సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి

నవతెలంగాణ-తొర్రూరు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సుమారు మూడు లక్షల కోట్ల బడ్జెట్ అంకెల గారడీగానే ఉందని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా తొర్రూరు డివిజన్ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రాధాన్యతా రంగాలను విస్మరించి నామమాత్రపు కేటాయింపులతో జబ్బులు చరుచుకున్న చందంగా ఉందని ఎద్దేవా చేశారు.రాష్ట్ర రైతాంగానికి ముఖ్యమైన రుణమాఫీకి తగిన కేటాయింపులు లేవని, నిరుద్యోగ భృతి, ఉద్యోగ కల్పన ఊసే లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించి వేరే వాటికి ఖర్చు చేయడం చట్ట విరుద్ధం అని ఆరోపించారు. గిరిజన బంధు, బీసీ బందు ఊసే లేదని అనేక పెండింగ్ ప్రాజెక్టులకు చాలీచాలని నిధులు కేటాయించారని తెలిపారు. ఒక్క మాటలో చెప్పాలంటే గత సంవత్సరం కేటాయింపులు పరిశీలిస్తే నేటి కేటాయింపులను కోతల బడ్జెట్‌గా చూడవచ్చని ఆయన ఎద్దేవా చేశారు. గత వార్షిక బడ్జెట్లో కేటాయింపులు కనీసం 70 శాతం కూడా విడుదల కాలేదని అవే అంకెలు కలిపి నేడు రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్ రావు చదివారని ఆరోపించారు. బంగారు తెలంగాణ అంటూ తెగ ఊదరగొడుతున్న రాష్ట్ర ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్‌ల సంగతి ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ గిరిజన అభివృద్ధికి చేసిన కేటాయింపులు ఏవి అని ప్రశ్నించారు. గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్ రైతు ఆత్మహత్యలు, పంటల బోనస్, మార్కెట్లో సమస్యలు, విద్యార్థుల మెస్ చార్జీలు,ఫీజు రియంబర్స్మెంట్ ఎందుకు విస్మరించారని ఆయన ప్రశ్నించారు.ప్రజా వ్యతిరేకమైన ఈ బడ్జెట్ను ప్రజలు తిరస్కరించాలని సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా పిలుపునిస్తుందని రవి తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ సబ్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, డివిజన్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, పల్లెల పాపారావు, తణుకు పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి భూక్య సంతోష్, రమేష్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజక వర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర తొలి ఉపముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే డా తాటికొండ రాజయ్య ఆకాంక్షించారు. సోమవారం చిల్పూర్ మండలం చిన్న పెండ్యాల గ్రామంలో జరుగుతున్న రేణుకా ఎల్లమ్మ కంఠ మహేశ్వర బోనాల ఉత్సవాల్లో పాల్గొని, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం, దేశంలో ఎక్కడాలేని విధంగా అన్ని మతాల ముఖ్య పండగలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నదని అన్నారు. అలాగే ఫతే పూర్, క్రిష్టాజి గూడెం గ్రామాల ఆటో కార్మికులకు వాహనాల అడ్డా లేని సరిగ్గా లేదని, నియోజక వర్గ కేంద్రంలో ఎమ్మెల్యే స్వయంగా స్థల పరిశీలన చేసి, సమస్యను పరిష్కరించారు. ఈకార్యక్రమంలో జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, నాయకులు ఆకుల కుమార్, మహేందర్ రెడ్డి, మండల ఇంఛార్జి పోలేపల్లి రంజిత్ రెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు క్రాంతి కుమార్, బొందయ్య, తాళ్లపల్లి బాబు గౌడ్, రాజ మోహన్, రాం నారాయణ, మేజర్ జీపీ సర్పంచ్ సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, రమేష్ నాయక్, ఎస్సీ సెల్ నాయకులు గడ్డమీది వెంకట స్వామి, దయాకర్, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు మారేపల్లి ప్రసాద్, అధికార ప్రతినిధి ఆకారపు అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

నవతెలంగాణ-జనగామ



నిరుపేదల కోసం ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం రూ. 5 లక్షలు ప్రభుత్వం కేటాయించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్యలు డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియు 5వ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట ఇల్లు లేని నిరుపేదలు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసిల్దార్‌కు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ మున్సిపల్ పరిధిలో గల ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇండ్లు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్వంత స్థలములో ఇంటి నిర్మాణము చేసుకునే కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ప్రభుత్వం వెంటనే మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఇండ్ల నిర్మాణం కొరకు. రూ. 5 లక్షల రూపాయల కొరకు బడ్జెట్ వెంటనే మంజూరి చేసి రాష్ట్రంలోని ప్రతి పేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. జనగామ పట్టణం రోజురోజుకు విస్తరిస్తుందని తద్వారా కుటుంబాలు పెరిగి వేలాది రూపాయలు ఇంటి అద్దె చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. పట్టణంలో నివాసం ఉంటున్న నిరుపేదలకు ఉపాధి దొరకక ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. కావున జనగామ మున్సిపల్ పరిధిలో ఉన్న దరఖాస్తు చేసుకున్న ఇల్లు లేని నిరుపేదలకు వెంటనే ఇళ్లస్థలం కేటాయించి వారిని ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు టౌన్ కన్వీనర్ సుంచు విజేందర్, ఐద్వా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు వడ్డేపల్లి బ్లెస్సింగ్ టన్, ఐద్వా పట్టణ కార్యదర్శి కొండ వరలక్ష్మి, సిఐటియు టౌన్ కమిటీ సభ్యులు గంగరబోయిన మల్లేష్ రాజ్, నాయకులు కచ్చు గళ్ళ వెంకటేష్, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పందిళ్ళ కల్యాణి గౌసియా జ్యోతి రజిత నాజియా తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి నామమాత్రం కేటాయింపులు

### టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యా రంగానికి నామమాత్రపు కేటాయింపులు జరగాయని, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి అమలు చేస్తున్న మన ఊరు-మన బడి పథకానికి ఎలాంటి కేటాయింపులు జరగలేదని టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీ బడ్జెట్లో మరోసారి విద్యారంగాన్ని నిరుత్సాహపరిచిందని, విద్యకు కేవలం 6.57 శాతాన్ని మాత్రమే కేటాయించారని, ఇది విద్యారంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తెలియజేస్తున్నారు. గత బడ్జెట్ కంటే 0.31 శాతం ఎక్కువ అనిపించినా మొత్తంగా ప్రస్తుత పదోన్నతులు, పెండింగ్ కరువు భత్యము, పెండింగ్లో ఉన్న బిల్లుల క్లియరెన్స్, ముఖ్యంగా అమలు కానున్న రెండో విడుత మన ఊరు-మన బడి పథకము పూర్తిస్థాయిలో అమలు కోసం ప్రత్యేక కేటాయింపులు లేకపోవడం ఈ బడ్జెట్ పూర్తిగా విద్యారంగం పట్ల నిర్లక్ష్యాన్ని తెలుపుతుందన్నారు. ఉన్నత విద్యకు 3.01 కోట్ల రూపాయలు కేటాయించి దాంట్లో నుంచి 500 కోట్లు విశ్వవిద్యాలయాల్లోని మౌలిక వసతుల కల్పన కోసం కేటాయించారని, తద్వారా ఉన్నత విద్యలో కూడా నామమాత్రం కేటాయింపులేనని అర్థమవుతుందన్నారు. కొఠారి కమిషన్ చెప్పినట్లుగా విద్యారంగానికి బడ్జెట్లో 20 శాతానికి పైగా నిధులు కేటాయించిన నాడు విద్యారంగం బాగుపడి నాణ్యమైన విద్యపేదలకు అందుతుందని,అప్పుడే జ్ఞానసమాజం రూపుదిద్దుకుంటుందని శ్రీనివాస్ అభిప్రాయపడ్డారు.

## గిరిజన బాలుర కళాశాల హాస్టల్ సమస్యలను పరిష్కరించాలి

### గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు

నవతెలంగాణ-జనగామ



గిరిజన బాలుర కళాశాల హాస్టల్ విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు అజ్మీర సురేష్ నాయక్ డిమాండ్ చేశారు.తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ధర్మకంచలోని గిరిజన బాలుర కళాశాల హాస్టల్‌ను సందర్శించారు. అలాగే గిరిజన సంఘం హాస్టల్లో కమిటీనీ వేశారు. అనేక విషయాలు విద్యార్థుల్లోతో చర్చించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడంలేదన్నారు.బాత్రూమ్స్ శుభ్రత లేదు, బాత్రూంకు సరిగా డోర్లు కూడా లేక ఫ్యాన్లు లైట్స్ అనేక సమస్యలతో విద్యార్థులు సతమతమవుతున్నారన్నారు.డిటిడిఓ ఐటిడిఏ అధికారులు వెంటనే స్పందించి హాస్టల్లో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా నాయకులు తేజావత్ గణేష్ నాయక్ , రాంప్రసాద్, నరేష్, అజ్మీర భరత్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని బిఆర్ఎస్ తండాకు చెందిన ధారవత్ కౌసల్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబానికి సోమవారం సర్పంచ్ బానోత్ ప్రవళ్లీక 5వేల రూపాయలను మృతురాలు కుటుంబానికి అందించారు. మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం అందించారు. వారి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లా వేళల అండగా నిలుస్తుందని, త్వరలోనే ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా పరామర్శిస్తారని తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో గ్రామ శాఖ అధ్యక్షుడు బానోత్ రవి నాయక్, ఉప సర్పంచ్ నందు రామ్, కిషోర్ నాయక్,భద్రు తదితరులు ఉన్నారు.





## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని ఐఎఫ్‌టీయూ సంఘం కార్మికులు డిమాండ్ చేశారు. కేసముద్రం మార్కెట్ యార్డులో యూనియన్ అధ్యక్షులు రావాడ శ్రీను అధ్య క్షతన జరిగిన సమావేశంలో శివారపు శ్రీధర్ మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్‌టియు అనుబంధ మిల్ డ్రైవర్స్ యూనియన్ కార్మికులు వేతనాల పెంపు కోరుతూ సుమారు రెండు నెలలుగా రెండు దఫాలుగా నోటీసులు ఇచ్చినప్పటికీయాజమాన్యాల వైపు నుండి ఎలాంటి స్పందన లేనందున ఫిబ్రవరి ఒకటి నుండి కార్మికులంతా సమ్మెలో ఉన్నారని ఈసమ్మె ఆరు రోజులుగా కొనసాగుతుందని,కార్మికులకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచవలసిన అవసరం ఉందని ఇప్పుడిస్తున్నటువంటి జీతాలతో కార్మికుల కుటుంబాలు గడవడం కష్టంగా ఉందని వెంటనే యాజమాన్యాలు స్పందించి కార్మికులతో చర్చలు జరిపి సమ్మెను విరమింప చేయించాలని యాజమాన్యాలు పట్టింపులకు పోయి కార్మికుల పట్ల ఉన్నటువంటి నిర్లక్ష్య వైఖరి విడనాడాలని అన్నారు. ఇప్పటికైనా చర్చలు జరిపి సమస్యను పరిష్కరించిపారిశ్రామిక వివాదాల చట్టం ప్రకారం పారిశ్రామిక శాంతి కొనసాగేలా చూడవలసినటువంటి బాధ్యత యాజమాన్యాలపైనే ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లోజు వెంకన్న, ఎస్కే రహిమాన్, ఎండి అబీబ్, అల్లరి ఎల్లయ్య, కొంగరి రమేష్, ఎస్ కే యాకూబ్ పాషా, కొంగరి నవీన్, దారాత్ రవి, ఎండి రఫీ, తీగల వెంకన్న, పోతుల శేఖర్, ఎన్నమాల మహేష్ , గాజగోని వీరన్న ధరావత్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు

## హాకా చైర్మన్‌ను కలిసిన మర్రి నారాయణరావు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

నూతనంగా రాష్ట్ర హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ అసోసియేషన్ లిమిటెడ్(హాకా) సంస్థకు చైర్మన్‌గా నియమితులైన మచ్చ శ్రీనివాసరావును కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు సోమవారం హైదరాబాదులోని హాకా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మహబూబాబాద్ జిల్లాకు చెందిన మచ్చ శ్రీనివాసరావు రాష్ట్ర హాకా చైర్మన్‌గా నియమించడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.హాకా చైర్మన్ మచ్చ శ్రీనివాసరావుకు మార్కెట్ మాజీ చైర్మన్ మర్రి నారాయణరావు, మాజీ మార్కెట్ డైరెక్టర్ రాంపల్లి రవి, అజ్మీరా రెడ్డి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నుంచి రాష్ట్రస్థాయి పదవికి ఎంపికైన మచ్చా శ్రీనివాసరావు జిల్లా అభివృద్ధి పట్ల చేయూతను అందించాలని కోరారు.

## సేవాలాల్ జయంతిన సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-గార్ల

ఫిబ్రవరి 15న సంత్ సేవాలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవా లాల్ సేన ఇల్లందు నియోజకవర్గ ఇంచార్జి మాళోత్ శివ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సోమవారం జరిగిన సంత్ సేవా లాల్ సేనా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరోగ్య దేవం సేవలాల్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించక పోవడం విడ్డూరమని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక చొరవ తీసుకొని 100 శాతం ప్రమోషన్స్ గిరిజనులతో భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఏజెన్సీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని, ఉపాధ్యాయ, ఉద్యోగ బదిలీ లలో జీవో ఎం ఎస్ 3కి అనుగుణంగా న్యాయం చేసి, ఎజన్సీ ప్రాంతంలో బెల్ట్ షాపులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గంగావత్ కిషన్ నాయక్, నాయకులు గుగులోత్ సాయి నాయక్,దేవేందర్ నాయక్, ఠాగూర్,మోతీలాల్,లచ్చు,శివాజీ,శివ,మాన్ సింగ్ తదితరులు ఉన్నారు.

## నిధులు మంజూరు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-గార్ల

మండల పరిధిలోని మద్దివంచ గ్రామ పంచాయతీకి నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ కుసిని బాబురావు,ఉప సర్పంచ్ లావుడ్యా భీముడు లు జిల్లా కలెక్టర్ శశాంక కు సోమవారం వినతిపత్రం అందించారు.మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలకు ఎన్ఆర్ఇజిఎస్ నిధులు 10-20 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసి మద్దివంచ పంచాయతీకి నిధులు మంజూరు చేయకుండా అధికార పార్టీ వివక్షత చూపిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గతంలో 2020-21 సంవత్సరంలో సైతం అన్ని పంచాయతీలకు నిధులు మంజూరు చేసి ఒక్క మద్దివంచ పంచాయతీకి మాత్రం ఇలాగే నిధులు మంజూరు చేయకుండా అభివృద్ధిని అడ్డుకుంటున్నారని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం నుండి విడుదల అయిన ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ నిధులు ఏజెన్సీ పంచాయతీ అయిన మద్దివంచకు కేటాయించి అభివృద్ధికి సహకరించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గుండె బాబు కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూరు మండలంలో గత కొన్ని సంవత్సరాలు ఎంపీడీవోగా, మున్సిపాలిటీ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన గుండె బాబు తండ్రి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రియ శిష్యులు గుండె రామస్వామి మృతి చెందడంతో సోమవారం ఆయన స్వగ్రామం కొండూరులో మృత దేహానికి తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్,జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు దోనుక ఉప్పలయ్య, మున్సిపల్ 2వ వార్డు కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ అంకూస్, మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి ఉపేందర్, మండల సీనియర్ అసిస్టెంట్ వినయ్ అబ్బాస్, నల్లపు రాజు, మహంకాల మల్లేష్,శ్రీకాంత్ లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## ఉద్యమకారునికి నంది పురస్కారం

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

తెలంగాణ మలిదశ ఉద్యమ పోరాటంలో కలం కదిపి గలమెత్తి తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా ఉద్యమ గలమై అలుపెరుగని ఉద్యమాన్ని నడిపిన కవులను కళాకారులను సత్కరించుకోవడంలో భాగంగా మండలంలోని కంటయపాలెం గ్రామానికి చెందిన ఉత్తమ కవి గాయకునిగా బొల్లికొండ సంపత్‌కు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక నుండి నంది పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ పౌరులుగా ఉద్యమమే ఆయుధంగా సాగిన పోరాటంలో ప్రజలను చైతన్యపరిచి కవులను కళాకారులను వారి త్యాగాలను పోరాటాలను గుర్తించి ఈ అవార్డును అందించినట్లు ఆయన తెలిపారు.



## పాదయాత్రకు బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల సాక్షిగా ప్రారంభం అయిన హత్ సే హత్ జోడో పాదయాత్రలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులతో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు కలిసి పాల్గొన్నారు. నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు జన్మదినం సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎ,బి బ్లాక్ అధ్యక్షులు ఎంఏ జలీల్, తాడెం సామ్రాట్, ఇల్లందు, టేకులపల్లి మండల అధ్యక్షులు పులి సైదులు, దేవా నాయక్, టౌన్ అధ్యక్షుడు దొడ్డా డానియల్, గార్ల మాజీ ఏంపిపి వెంకట్ లాల్, మండల ప్రచార కార్యదర్శి మోహన్ జీ, ఇల్లందు, టేకుల పల్లి మండల, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఏట్టి హరిక్రిష్ణ, తాళ్ళపల్లి క్రిష్ణ గౌడ్, సుదర్శన్ కోరి, ఇల్లందు మండల, టౌన్ ప్రధాన కార్యదర్శి పూనెం శ్రీ రాములు, జాఫర్, సోసైటి డైరెక్టర్ సీతారాం రెడ్డి, బద్రాద్రి జిల్లా ఎస్సీ కన్వినర్ రాచమల్ల నర్సయ్య, మహబుబాద్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోండపల్లి లక్ష్మీ, నాయకురాలు శంషద్ బేగం, తాళ్ళపల్లి ఈశ్వర్, నాగరాజు, వెంకట నారయణ, రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమానికి ఆరువేల కోట్లా... సిగ్గుచేటు

### శంతన్ రామరాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రేవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో బీసీ సంక్షేమానికి ఆరు లక్షల కోట్లు మాత్రమే కేటాయించడం సిగ్గుచేటు అని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శి శంతన్ రామరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే ఈ ఆర్థిక సంవత్సరానికి పదివేల కోట్లకు పైగా అవసరం ఉండగా 6లక్షల 229కోట్ల నామమాత్రపు నిధులు కేటాయించి బీసీలను తీవ్ర అవమాన పర్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. జనాభా దామాషా ప్రకారం కాకున్నా కనీసం ఇరవైవేల కోట్లతో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న బీసీ సంఘాల విజ్ఞప్తిని సైతం ప్రభుత్వం బుట్టదాఖలు చేసిందని దుయ్యబట్టారు. గత ఎనిమిదేండ్లుగా ఐదునుండి ఆరువేల కోట్లు ముష్టివేస్తూ బీసీలను బిచ్చగాళ్లకంటే హీనంగా చూస్తోందని ఆక్రోశం వెళ్లగక్కారు. ఇలా ఇప్పటివరకూ నలభైవేల కోట్లు బడ్జెట్లో కేటాయింపులు జరిగినా కూడా నయాపైసా కూడా ఖర్చుపెట్టకుండా బీసీ సమాజాన్ని ప్రభుత్వం మోసాగిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం బీసీ సంక్షేమానికి కేటాయిస్తున్న నిధులు, అభివృద్ధి అంతా మాయ దర్పణంలా ఉందని ఎద్దేవాచేశారు. అసలు ఈరాష్ట్రంలో బీసీల పరిస్థితులు ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో ఉన్నాయో ప్రభుత్వం ఒక కమిటీ ఏర్పాటు చేసి నిజానిజాలు తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం చెప్తున్న బంగారు తెలంగాణలో బీసీ బతుకులు అత్యంత హీనస్థితిలో ఉన్నాయనే వాస్తవాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలన్నారు. ప్రభుత్వం గుర్తించినాబ్119కులాల్లో చాలావరకు ఆర్థికంగా, సామాజికంగా సమాజంలో అట్టడుగు స్థానంలో ఉన్నారన్నారు. చదువుకున్నా ఉద్యోగాలు రాక, వ్యాపారానికి అప్పు పుట్టక, ప్రభుత్వం నుండి లోన్లు రాక బీసీ యువత తీవ్ర ఆవేదనకు గురవుతున్నారన్నారు. కనీసం బిసిబంధు, డబుల్ బెడ్ రూమ్ లాంటి సంక్షేమ పథకాలకు సైతం బీసీలు పనికిరాకుండా పోయారని బాధను వ్యక్త పరిచారు. చదువుకోన లేని విద్యార్థులు కూలీలుగా మారుతున్నారన్నారు. ఉపదిలేని యువత సౌదీ, దుబాయ్ లాంటి దేశాలకు వెళ్లి గొడ్డు చాకిరీ చేస్తున్నారన్నారు. మధ్యతరగతి జీవితాలైన బీసీలకు న్యాయం చెయ్యాల్సిన ప్రభుత్వం మొండిచేయి చూపిస్తోందని అన్నారు. అన్నిరంగాల్లో తీవ్ర అసమానతలు ఎదుర్కొంటున్న బీసీల విషయంలో ప్రభుత్వం ఎందుకిలా చేస్తుందో అర్థం కావడం లేదన్నారు. బీహార్ తరహాలో బీసీ జనగణన చేపట్టి రిజర్వేషన్లు పెంచాల్సిన సర్కార్ అప్రయత్నం చేయక పోవడం దురదుష్టకరమని అన్నారు. ఇలా ప్రభుత్వాలు, కాలాలు మారుతున్నా బీసీల బ్రతుకులు మారకపోవడం విచారకరమని వ్యాఖ్యానించారు. పాలకుల కుట్రలను ప్రభుత్వాల నిర్లక్ష్యాలను భరించే స్థితిలో ఇంకెంతమాత్రం బీసీ సమాజం లేదని హెచ్చరించారు. బీసీ యువత మేధావులు తమ హక్కులబసాధనకై కదంతొక్కాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. రాష్ట్రంలోని బీసీ సంఘాలు అన్నీకలిసి జేఏసీ ఏజేసీ ఏర్పాటు చేసి బీసీలను చైతన్యపర్చాలని అన్నారు.

## క్రీడలను ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

నవతెలంగాణ-కొడకండ్ల

చదువుతోపాటు క్రీడల ప్రాముఖ్యత ఎంతో ముఖ్యమని మార్కెట్ చైర్మన్ పేరం రాము అన్నారు. సోమవారం మండలంలోని కడగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలో జరుగుతున్న మండల స్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసికంగా శారీరకంగా ఎంతో ఉపయోగపడతాయని ప్రతి వ్యక్తి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మధుసూదన్ స్థానిక సర్పంచ్ తారావత్ రమాదేవి మోహన్ ఎంపీటీసీ కౌసల్యాదేవి మాజీ మార్కెట్ డైరెక్టర్ దూలం సతీష్ వార్డు సభ్యుడు శ్రీనివాస్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ నరేందర్ తో పటు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మకు నివాళి

నవతెలంగాణ-గార్ల



మండల పరిధిలోని పిని రెడ్డిగూడెం సుందరయ్య కాలనీకి చెందిన సిపిఎం సాను భూతి పరురాలు నకిరకంటి ఎల్లమ్మ (75) అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు. ఎల్లమ్మ మృత దేహం పై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, వ్య.కా.స జిల్లా నాయకులు వంగూరి వెంకటేశ్వర్లు లు ఎర్రజెండా కప్పి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఎల్లమ్మ వ్య.కా.స కార్మికురాలుగా పని చేస్తూ సిపిఎం సానుభూతి పరులుగా అనేక సభలకు,అందోళనలో చురుగ్గా పాల్గొన్నారు. ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.నివాళులు అర్పించిన వారిలో జిల్లా, మండల, శాఖ నాయకులు కందునూరి ఈశ్వర్ లింగం, ఉప సర్పంచ్ చింత ఎల్లయ్య,నాయకులు యం. నాగమణి, మాజీ ఎంపిటీసీ వి.పద్మ, నాయకులు వి.కొండయ్య, కె.బాల, సర్వేష్, రవీందర్, నగేష్ తదితరులు ఉన్నారు.



## వసతి గృహాల్లో సమస్యలకు పరిష్కారం చూపాలి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎంఆర్‌వోకు వినతి

నవతెలంగాణ-రఘునాథపల్లి

మండల కేంద్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం అన్నారు. సోమవారం రోజున మండల రెవెన్యూ కార్యాలయంలో ఎంఆర్వో అన్వర్‌కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం మాట్లాడుతూ మండలంలోని ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్స్‌కు సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు అలాగే ప్రభుత్వ విద్య సంస్థలలో చదువుకునే విద్యార్థులకు టాయిలెట్ రూమ్స్ త్రాగునీరు మరుగుదొడ్లు ఫ్యాన్స్ లైట్స్ గ్రౌండ్ ఇలాంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాగే సంక్షేమ హాస్టల్లో చదువుకునే విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్ మెంటును వెంటనే విడుదల చేయాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశ పెట్టాలన్నారు. అలాగే మండల కేంద్రంలో ఉన్నటువంటి గర్ల్స్ హాస్టల్స్ దగ్గర షి టీమ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ నియమ, నిబంధనలు పాటించకుండా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు కార్పొరేటు విద్య సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే చదువుకునే విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి అన్నారు. ఈ సమస్యలపై స్పందించి వెంటనే పరిష్కరించాలని కోరడం జరుగుతుందన్నారు అలాగే మన ఊరు మన బడి కార్యక్రమంలో పనులు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పొదల లవ కుమార్, అధ్యక్షుడు వంశీ అజిత్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

నవతెలంగాణ-పాలకుర్తి

క్విజ్ పోటీల్లో ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి క్విజ్ పోటీలకు ఎంపికయ్యారని మార్గం హేమలత ట్రస్ట్ చైర్మన్ ప్రభాకర్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో గల సుధా టెక్నో స్కూల్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి సుధా టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో మార్గం ప్రేమలత ట్రస్టు వరంగల్ సహకారంతో నిర్వహించిన క్విజ్ పోటీల్లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. క్విజ్ పోటీల్లో సుధా టెక్నో స్కూల్ విద్యార్థులతో పాటు చెన్నూరు ఉన్నత పాఠశాల బొమ్మెర ఉన్నత పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు ఈనెల 19న జనగామలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులు విద్యలో రాణిస్తూ పోటీ పరీక్షల్లో ప్రతిభను కనబరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా నాయకులు డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య లయన్ రాపాక విజయ్, క్లబ్ అధ్యక్షులు శీల చంద్రశేఖర్, చెన్నూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోతుగంటి నర్సయ్య లయన్స్ సభ్యులు చిదురాల మహేందర్, రాపాక రమేష్, కపాకర్ లతోపాటు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో నిధులు తీసుకురావాలని వినూత్న పద్ధతిలో పూజ

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా కేంద్రం, నియోజకవర్గానికి కనీస వసతులు, అవసరాలు తీర్చుటకు తెలంగాణ బడ్జెట్‌లో నిధులు తీసుకురావాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీలకు వినూత్న పద్ధతిలో పూజలు నిర్వహించారు. సోమవారం జేఏసీ ఆధ్వర్యంలో జనగామ పట్టణ చౌరస్తాలో జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎమ్మెల్సీ పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డిల ఫ్లెక్సీలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ మంగళంపల్లి రాజు మాట్లాడుతూ ఈ రోజు తెలంగాణ బడ్జెట్‌లో జనగామకి రావాల్సిన నిధులను తీసుకురావాలని డిమాండ్ చేశారు. జనగామకి బడ్జెట్ కేటాయింపులు తేలేకపోతే వచ్చే ఎన్నికలలో మీరు పోటీ చేయాల్సిన అవసరం, అర్హత ఉండదన్నారు.ఈకార్యక్రమంలోజేఏసీ నాయకులు తుంగ కౌశిక్, వేంపటి అజయ్, భువన, దినేష్, రాజు, శ్రీకాంత్, శివ, సుకన్య, అంకిత పాల్గొన్నారు.

## బాణాసంచా కాల్చిన టిఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-కొడకండ్ల

అసెంబ్లీ సమావేశాల్లో ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు తలపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల శ్రేణులకు అభినందనీయమని అన్ని వర్గాల అనుకూలంగా బడ్జెట్ ఉందని సోమవారం సాయంత్రం పార్టీ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ డైరెక్టర్ యాకయ్య యూత్ అధ్యక్షులు సతీష్ ఉప సర్పంచ్ బోయిని రమేష్‌తో పాటు దూలం సతీష్ టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని రామేశ్వరం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీపీ ధారావత్ జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు ప్రభుత్వం ఉచితంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతి ఒక్కరు తమ కళ్ళను పరీక్షించుకొని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాముల నాయక్ ఎంపీటీసీ చెంచు మనెమ్మ రాజిరెడ్డి వార్డు సభ్యులు టిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని చెరువు ముందు తండాకు చెందిన కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధారావత్ రవి తండ్రి పాండ్యా అనారోగ్యంతో మృతి చెందగా ఆమె మతదేహంపై కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-కొడకండ్ల

టిపిసిసి అధ్యక్షుడు అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ములుగు జిల్లా సమ్మక్క సారక్కల సాక్షిగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ద్వారా పాదయాత్ర చేపడుతుండగా సోమవారం మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్రకు తరలి వెళ్లారు.

## విద్యార్థినిలకు తమ రక్షణ చట్టాలపై అవగాహన అవసరం

### జిల్లా చైల్డ్‌లైన్ చెర్మెన్ నాగావాణి

నవతెలంగాణ-కురవి

బాలికల, మహిళల రక్షణ చట్టాలపై చదువుకునే ప్రతి విద్యార్థినికి అవగాహన కలిగి ఉండాలి అనే సదుద్దేశంతో కురవి మండల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేరడ కస్తూర్బా గాంధీ పాఠశాలలో "బాల్య వివాహాల నివారణపై ప్రముఖుల పోరాటాలు - మహిళల రక్షణ చట్టాల పై అవగాహణ" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా చైల్డ్ లైన్ చెర్మెన్ నాగావాణి సెమినార్ కి హాజరైన విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయసులో పెళ్లి చేసుకోవడం వలన అనేక నష్టాలు ఉన్నాయనీ బాల్య వివాహల నివారణకై ప్రతి ఒక్కరు సహకరించాలనీ విద్యార్థి వయసు నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని విద్యార్థినిలకు తమ విలువైన సందేశాన్ని అందించారు. తదనంతరం ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల మధు మాట్లాడుతూ, ఈ దేశ అభివృద్ధిలో అనేక మంది మహిళల శ్రమ ఉందనీ ప్రతి విద్యార్థి సావిత్రిభాయిపూలేని ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా చెల్డ్ లైన్ కో ఆర్డినేటర్ వెంకటేష్, ఎస్ఎఫ్ఐ కురవి మండల అధ్యక్షుడు వీరెందర్ ,జిల్లా చైల్డ్ లైన్ కమిటీ మెంబర్ అనిల్, కస్తూర్బా ఇంచార్జ్ ఎస్ఓ కళ్యాణి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక







# ముఖ్యమంత్రికి టిఎన్జీవోస్ కృతజ్ఞతలు

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ టీఎన్జీవోస్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్లోని టీ ఎన్జి ఓస్ భవన్‌లో జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన టీఎన్జీవో యూనియన్ కార్యవర్గ సమావేశంలో రాజేందర్ మాట్లాడుతూఉద్యోగులకు ఒక శాతం చందాతో కూడిన నగదు రహిత ఆరోగ్య పథకాన్ని ఈహెచ్ఎస్ అమలుకు అసెంబ్లీలో ప్రకటన చేసిన ముఖ్యమంత్రికి, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖా మాత్యులు హరీష్ రావుకు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ తీర్మానం చేశారు. ఉద్యోగులు, ఉపాధ్యాయ, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న 1 శాతం చందాతో కూడిన నగదు రహిత వైద్య సహాయాన్ని ఏర్పాటు చేయాలని టీఎన్జీవో కేంద్ర సంఘం



కోరిన మీదట 6.50 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ కుటుంబాలకు ఆరోగ్య భద్రతను కల్పిస్తూ సోమవారం అసెంబ్లీ సాక్షిగా ప్రకటించడమే కాకుండా ఏటా రూ.700 కోట్ల బడ్జెట్‌ను ఈహెచ్ఎస్ అమలుంకోసం ప్రభుత్వ నిధులు కేటయించడం గూడ జరుగుతుందని ప్రకటించిన ప్రభుత్వానికి ఉద్యోగుల సంక్షేమం ఆరోగ్యం పై గల ప్రత్యేక తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ ,కేంద్ర సంఘ ఉపాధ్యక్షు లు శ్యాంసుందర్, మొయిజ్, చీకటి శ్రీనివాస్ ,రాజేష్ కన్నాలక్ష్మీ ప్రసాద్, రాజ్యలక్ష్మి, పావని, యమునా, సరస్వతి, పథ్వి, రాజీవ్, పైడి రాజు, మల్లేశం,ఎర్ర ప్రగడ,అశోక్ ,ప్రణయ్ తదితరులు పాల్గొనీ సీఎం, ఆర్థిక మంత్రిలకు ప్రత్యేకమైన ధన్య వాదాలు హనుమకొండ జిల్లా టిఎన్‌ఓస్ పక్షన తెలిపారు.

## కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

నవతెలంగాణ-పర్వతగిరి



రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. టీపీసీసీ అధ్య క్షులు రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క-సారక్క గద్దెల నుండి పాదయాత్ర ప్రారంభం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ యాత్రకు సంఘీభావంగామండల కేంద్రంలో సోమవారం మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్ పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాలకు ఎనలేని కృషి చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొట్ల మహేంద్ర, గ్రామ అధ్యక్షులు కూ సంరామచందర్, జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ రావు, సొసైటీ డైరెక్టర్ జూలపల్లి గంగాధర్‌రావు, అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బానోతు భాస్కర్,నాయకులు పంతులు నాయక్, కొత్తూరు రవి, కందికట్ల అశోక్ గుగులోతు భాస్కర్, సురేందర్‌రావు, సునీల్‌రావు, కంటెం సుధాకర్, ఏం మాధవ రావు, వెంకన్న, అజయ్ రావు, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## 108 లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ-పర్వతగిరి

జీవికె ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ 108 లో ఉద్యోగ అవకాశాలు ఉన్నట్లు వుమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ పి.శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.108 వాహనాలపై అత్యవస సేవలందించడానికి ఈఎంటీ. పైలట్ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఉద్యోగానికి సైన్స్ గ్రూప్లో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ(పీసీబీ), బీఎస్సీ నర్సింగ్, జీఎస్ఎం, బీ ఫార్మా డీ ఫార్మాతోపాటు ఇతర పారమెడికల్ కోర్సు) చేసిన 30 సంవత్సరాలలోపు ఉన్న వారు అర్హులన్నారు. ఎంపికైన వారికి ట్రైనింగ్ ఫీజు రూ.45,000, శిక్షణకాలం 60రోజులు ఉంటుందన్నారు.. స్థూల జీతం రూ.12,195. ఈ ఏడాది ఫిబ్ర వరి 13 నుంచి శిక్షణ ప్రారంభమవుతాయన్నారు. అలాగే పైలట్ (డ్రైవర్) పోస్టుకు పదో తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని. 30 సంవత్సరాలలోపు ఉన్నవారు అర్హులన్నారు. శిక్షణ ఫీజు రూ.15వేలు, శిక్షణ కాలం 10 రోజులు, స్థూల జీతం రూ.12,195 ఉంటుందని వెల్లడించారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఈనెల 8న హన్మకొండ ఉమ్మడి కలెక్టరేట్ లోని108 జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని వివరాలకు 91 9121108726, 7330969751 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

## కంటి వెలుగు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చౌటుపర్తి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గూడెం కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దురిశెట్టి చందు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు ప్రోగ్రాం స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యాత్రకు బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ఐనవోలు

ములుగు జిల్లా మేడారం సమ్మక్క సారలక్కలను సమ్మక్క సారక్క గద్దెల నుండి హాథ్ సే హాథ్ జోడో పాదయాత్ర మొదలు పెట్టబోతున్న పీసీసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డికి మద్దతుగా వర్ధన్నపేట నియోజకవర్గం ఇంచార్జ్ నమిండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఐనవోలు మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రూపురెడ్డి సాయిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్,జడ్పిటిసి కాంటెస్ట్ అభ్యర్థి పోలేపల్లి బుచ్చిరెడ్డి,ఎంపీటీసీలు గరిమిళ్ల పల్లి బిరంమౌనిక దేవేందర్ రెడ్డి, జెట్టబోయిన లక్ష్మి కుమారస్వామి, మండల సినియర్ నాయకులు ఎండీ రఫీ, జెట్టబోయిన రాజు ,సమ్మెట రాజు,మండల యూత్ అధ్యక్షులు బొమ్మినేని రాకేష్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య , ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు బరిగెల స్వామి, కమలాకర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు సుమన్, మనుపటి రాజు, యూత్ నాయకులు బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఈ నెల 11న అడిషనల్ జేఎఫ్‌సిఎం వరంగల్ కోర్టులో నిర్వహించనున్న "మెగా లోక్ అదాలత్"ను మం డల పరిధిలోని ప్రజలు సద్వినియోగం స్థానిక ఎస్సై డి దేవేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.మీ పై ఉన్న యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు,చీటింగ్ కేసులు చిట్ ఫండ్ కేసులు,భూతగాదాలు కు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు తదితర కేసుల పరిష్కారం కోసం మొదలైనవి ఈ లోకదాలత్ ద్వారా కాంప్రమైజ్ చేసుకుని క్లోజ్ చేసుకోవచ్చని ఈ అవకాశాన్ని కేసు ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు. దీనికి గాను ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరు తమ ఆధార్ కార్డు తీసుకుని సంబంధిత పోలీసుస్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు.

## అభివృద్ధి కోసమే మనఊరు మనబడి

నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి, అభివృద్ధి పనులు చేయడానికి మన ఊరు మనబడి కార్యక్రమం ప్రవేశపెట్టిందని సర్పంచ్ అబ్బు ప్రకాష్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కోడపాకలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టనున్న కిచెన్‌షెడ్, డైనింగ్ హాల్, మరుగుదొడ్ల నిర్మాణానికి సోమవారం స్థానిక సర్పంచ్ ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి, ఏపీఓ కీర్తి అనిత, ఏఈ శ్రీలత, వర్క్ ఇన్స్పెక్టర్ రాజు, ఎస్ఎంసి చైర్మన్ కోగీల రవీందర్, ఎఫ్ఏ బిక్షపతి, కిరణ్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌సిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

నవతెలంగాణ-నల్లబెల్లి

పదో తరగతి చదివే విద్యార్థులు మంచి ఫలితాలు రాణించాలని డి సి ఈ బి సెక్రటరీ జీ.కృష్ణమూర్తి,అసిస్టెంట్ సెక్రటరీ శ్రీధర్ అన్నారు. మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పదవ తరగతి పరీక్ష పత్ర అవగాహన కార్యక్రమాన్ని సందర్శించి పరీక్ష పేపర్ పట్ల అవగాహన కల్పించి ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ఫలితాలు తీసుకురావడానికి తగిన చర్యలు చేపట్టాలని ఉపాధ్యాయ బందాన్ని, విద్యార్థులను కోరారు. అనంతరం మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని ఎలా నిర్వహిస్తున్నారు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ.రామస్వామి, రిసోర్స్ పర్సన్ జీ.అశోక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్లకు 22.8 కోట్లు మంజూరు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మారుమూల గిరిజన తండాలను సమగ్ర అభివద్దే లక్ష్యంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాటుపడుతూ తండాలకు మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంఘని సూరయ్య అన్నారు. నెక్కొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ యాదవ్, రవీందర్ రెడ్డి సర్పంచ్లతో కలిసి సూరయ్య మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నెక్కొండ మండలంలో బిటిరోడ్ల నిర్మాణానికై రూ.22.8 కోట్లు నిధులు మంజూరు చేయించారన్నారు. సమావేశంలో జడ్పీటీసీ సరోజహరికిషన్ నాయక్, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము,నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము రమేష్ యాదవ్,మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా నాయకులు చల్ల చెన్నకేశవరెడ్డి, సర్పంచ్లు బానోత్ రవి, స్వాతిరమేష్, భద్రమ్మ ,లింగం, ఉప సర్పంచ్ విరభద్రం, నాయకులు తాటిపల్లి శివకుమార్, విర స్వామి, ఆవుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్లో విద్యారంగానికి ప్రాధాన్యత

శాయంపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్లో విద్యారంగానికి 19.093 కోట్లు కేటాయించి అగ్ర తాంబూలం అందిస్తుందని బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు.

## కొంత మోదం... కొంత ఖేదం...



నవతెలంగాణ-హనుమకొండ

సోమవారం రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో మొ త్తం రెండు లక్షల 90 వేల 396 కోట్ల బడ్జెట్ ప్రవేశపెట్టారు. కానీ మొత్తం బడ్జెట్లో 30శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలి. కానీఈరోజు బడ్జెట్లో కేవలం 6.5శాతం మాత్రమే కేటాయిం చారు. మొత్తం విద్యారంగానికి 19 వేల 94 కోట్లు విద్యారంగానికి కేటాయించారు. కనీసం 10 శాతం కూడా కేటాయించలేదు. మరిన్ని నిధులు కేటాయించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి ఈహెచ్ఎస్‌కు రూ.361 కోట్లు కేటాయించారు. ఆరోగ్య పథక నిర్వాహణకు వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఎంప్లాయిస్ హెల్త్ కేర్ ట్రస్టును ఏర్పాటు చేస్తాంఅని చెప్పారు. ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని మరింత సమర్థ వంతంగా నిర్వహించాలి. కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్య సౌకర్యం కల్పించాలి. ఆరోగ్య పథకంలో చేరేందుకు ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆప్షన్ కల్పించాలి. కాంట్రాక్టు ఉద్యోగులను ఏప్రిల్ నుంచి రెగ్యు లర్ చేస్తాం అని చెప్పడం సంతోషం. ఇచ్చి తంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి పాలనలో మండలంలో శరవేగంగా అభివృద్ధి

నవతెలంగాణ-రాయపర్తి



రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలనలో మండలంలోని అభివృద్ధి శరవేగంగా సాగుతుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని సన్నూరు రోడ్డు నుండి టేకుల తండాకు 96 లక్షల వ్యయంతో మెటల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కాగా మంత్రి ఎర్రబెల్లి ఆదేశాల మేరకు సోమవారం బిల్లా సుధీర్‌రెడ్డి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి మండలానికి అధిక నిధులు కేటాయిస్తూ మండలాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారు అని తెలిపారు. మండలంలోని మారు మూల గ్రామాలకు, తండాలకు సైతం రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించిన మహనీయుడు ఎర్రబెల్లి అని కొనియాడారు. రోడ్డు నిర్మాణంతో టేకుల తండా ప్రజల చిర కాల కల నెరవేరడం సంతోషకరమన్నారు .స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేస్తూ పనులు అతి త్వరగ పూర్తి అయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలాజీ తండా సర్పంచ్ బానోత్ కౌసల్య హను మాన్ నాయక్, ఉకల్ సర్పంచ్ కుంచారపు హరినాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్నివర్గాల అభివృద్దే లక్ష్యంగా బడ్జెట్

నవతెలంగాణ-వేలేరు



అన్ని వర్గాల సంక్షేమ అభివద్దే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టిన ట్లు జిల్లా ఆత్మ చైర్మన్ కీర్తి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం అ సెంబ్లీ లో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమ ప్రభుత్వమని వ్యవసాయ, సాగునీటి, రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలకు బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేసినట్లు తెలిపారు. అలాగే ఇళ్లులేని పేదలకు రూ. 3లక్షలు, విద్య, వైద్యం, దళిత అభ్యున్నతికి దళిత బంధు, ఐటీ పారిశ్రామిక రంగాలకు అనుకూలమైన బడ్జెట్ ప్రవేశపె ట్టిన సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ లకు ధన్యవాదాలు తెలిపారు.

## చర్చి స్థలాన్ని కాపాడాలని వినతి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ 14వ డివిజన్ ఏనుమాముల పరిధి సుందరయ్యనగర్‌లో తెలుగుబాప్టిస్ట్ చర్చి స్థలాన్ని కాపాడాలని వరంగల్ తాసిల్దార్ సత్యపాల్ రెడ్డికి ప్రతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2003లో పోచమ్మ గుడి ఎదురుగా దాదాపు ఏడు గుంటల స్థలం లో తెలుగు బాప్టిస్ట్ చర్చ్‌ని నిర్మించుకున్నామన్నారు. ఇటీవల తమ ప్రార్థన మందిరానికి ప్రహరీ గోడను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. పక్కనే ఉండేటువంటి జానకి రామయ్య అనే వ్యక్తి కాంపౌండ్ తన భూమిలో ఉన్నదని ఆరోపిస్తూ కాంపౌండ్ కూల్చాలని చూస్తున్నాడు. సర్వే నంబర్ 182, 183, 184, 185, డాక్యుమెంట్ కలిగిన తను సర్వేనెంబర్ 150 ప్రభుత్వ భూములు మోకాలో ఉండి దాదాపు అర ఎకరం పైగా ప్రభుత్వ భూమిని స్వాధీనపరచుకొని కాంపౌండ్ నిర్మించుకుని ఉన్నాడు. తమ ఆలయ కాంపౌండ్ తన భూమిలో ఉన్నదని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇప్పటికైనా సర్వేనెంబర్ 180ని భూమిని సర్వే చేసి హద్దును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూడలు, రమేష్, రాజు పాల్గొన్నారు.

## కళాకారులకు సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని ఎమ్మెల్యేక్యాంపు కార్యాలయంలో సోమవారం ఇటీవల నంది అవార్డు పొందిన చౌటపల్లి గ్రామ కళాకారుడు డప్పు గౌరారపు యుగేందర్ ను వరంగల్ జిల్లాలో తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన కళాకారులలో జిల్లాకు ఐదుగురిని ఎంపిక చేసి అవార్డులు ప్రధానం చేసిన తెలంగాణ ఉద్యమం కళాకారుల ఐక్య వేదిక ఆద్వర్యంలో పర్వతగిరి మండలానికి ఇరువురిని ఎంపిక చేయడం హర్షణీయం అని ఎంపీపీ కమల అన్నారు.మండలం లోని వడ్లకొండ కు చెందిన వళ్ళందాసు రంగయ్య, చౌటపెల్లికి చెందిన డబ్బు కళాకారుడు గౌరారపు యుగేందర్ లు ఎంపిక కాగా సోమవారం ఘనంగా సన్మా నించారు. ఈ సన్మాన కార్యక్రమం లో రైతు బంధు సమితి కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్,మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ, బ్యాంకు డైరెక్టర్ గోపాల్ రావు, అయినవోలు దేవస్థానం డైరెక్టర్ బండి సాయిలు, నాయకులు జంగిల్ బాబు జంగిల్ యాకయ్య, బొట్ల భాస్కర్, చింతల శ్రీనివాస్, దామెర సారంగపాణి, గుంటుక రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనే అంత్యక్రియలు చేయవద్దు

నవతెలంగాణ-రాయపర్తి

గణేష్‌కుంట గ్రామపంచాయతీకి వెళ్లే ప్రధానకూడలి రోడ్డు పక్కనే పెర్కవేడు గ్రామస్తులు దహన సంస్కారాలు, ఖననం కార్యక్రమాలు నిర్వహిం చడం సరికాదని తండా ప్రజలు అన్నారు. సోమవారం గణేష్ కుంట తండా దుర్గమ్మ గుడిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తండాకు వెళ్లే రోడ్డు పక్కనే మనుషుల శవాలను కాల్చడం, బొంద పెట్టడం ద్వారా భయభ్రాం తులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బీటీ రోడ్డుకు అనుకునే పాడె పేర్చి కాల్చడం వలన చితి మంటలు రోడ్డు పైకి వస్తున్నాయని దాంతో రోడ్డు గుండా వెళ్లలేకపోతున్నామని బాధపడుతున్నారు. శవాలను కాల్చడం, పూడ్చడంతో దుర్గంధం వెదజల్లుతుందని ఈ బాధ నుండి మమ్ములను కాపాడాలని అధికారులను వేడుకుంటున్నారు. ప్రతిరోజుపిల్లలు పాఠశాలలకు, కాలేజీలకు వెళ్లి రావడానికి భయపడుతున్నారని తెలిపారు. తండా వాసులము శుభకార్యాలకు, పుణ్యక్షేత్రాలకువెళ్లి రావాలంటే మానసిక సంఘర్షణానికి లోనవుతున్నామని చింతిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా స్మశాన వాటిక నిర్మిస్తే దానిని సద్వినియోగం చేసుకోకుండా రోడ్లను స్మశాన వాటిక మార్చడం హేయమైన చర్య అన్నారు. ఈనెల చివరి వారంలో తండాలో ఆంజనేయ స్వామి విగ్రహం, బొడ్రాయి ప్రతిష్టాపన.. దుర్గమ్మ పండుగను భక్తిశ్రద్ధలతో వేద పండితుల నడుమ అంగరంగ వైభవంగా వేడుకలను నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మునావత్ రవి, దేశ్య నాయక్, లచ్చిరాం, రమేష్, సోమ్లా, దాసు, శోభన్, మంగులాల్, శ్రీను, ప్రకాష్, చిన్న, వెంకన్న పాల్గొన్నారు.

## పాదయాత్ర విజయవంతం కావాలని పూజలు

నవతెలంగాణ-ఎల్కతుర్తి

రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం కావాలని ఎలుకతుర్తి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు గొర్రె మహేందర్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర విజయవంతం కావాలని మేడారం గట్టమ్మ దగ్గర మహా పూజలు జరిపించడం జరిగినది. రానున్న కాలంలో రాష్ట్రంలో దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్నవారు . మండల ప్రెసిడెంట్ గొర్రె మహేందర్ ,వర్ధన్నపేట యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గొర్రె కిరణ్, కుమార్ ,బొల్లె రంజిత్, తాళ్ల సురేష్ ,జన్ను ప్రశాంత్, మేకల రంజిత్, మంద రామకష్ణ ,గాజుల క్రాంతి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మామునూరు ఏసీపీకి శుభాకాంక్షలు

నవతెలంగాణ-కాశిబుగ్గ

మామునూరు ఏసీపిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన కపాకర్ ను సోమవారం ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటర్ వరంగల్ జిల్లా కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, దిశా, పోక్సో చట్టాలను పగడ్బందీగా అమలుపరచాలని, దళిత, గిరిజన మహిళలపై, మైనర్ బాలికలపై జరుగుతున్న అత్యాచారాలు, దాడులను నిరోధించాలని ఏసీపి ని కోరినట్లు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ లక్ష్యం

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామాలు ఆదర్శంగా అభివద్ధి చెయ్యటమే బిఆర్ఎస్ లక్ష్యమని నీరుకుళ్ళ సర్పంచ్ అర్షం బలరాం, ఎంపీటీసీ అర్షం వరుణ్ గాంధీ అన్నారు.సోమవారం మండలంలోని నీరుకుళ్ళ గ్రామంలో 25 లక్షల ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్ పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సహకారంతో గ్రామ అన్ని విధాల అభివద్ధి చెందుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దుంపలపల్లి బుచ్చిరెడ్డి,సంపత్ గ్రామ పార్టీ అధ్యక్షులు సాంబమూర్తి, ఉప సర్పంచ్ ముష్క లక్ష్మణ్,అర్షం మధుకర్,తాటిపర్తి రంగారావు, సీనియర్ నాయకులు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-ఆత్మకూర్

గీసుగొండ మండలం ఆరేపల్లికి చెందిన వార్డుసభ్యులు అల్లాపురం రమ, మాజీ సొసైటీ డైరెక్టర్ నాగుల దేవరాజు తో పాటు 30 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మనపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఆత్మకూర్ మండలం గూడెప్పాడ్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీలో చేరగా వీరికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఇనగాల వెంకట్రామిరెడ్డి కండువా కప్పి ఆహ్వానించారు.అనంతరం వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమవుతున్నందు వల్లనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధర్మారెడ్డి అవినీతి, అక్రమాలతో ప్రజలు విసిగిపోయారని అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ప్రతి ఒక్కరూ ధైర్యంగా ఉండాలని భరోసనిచ్చారు. పార్టీలో చేరినవారిలో అల్లాపురం శంకర్ రావు, పెండ్యాల సురేష్, బేటీరే రాజు, లకిడే రాజు, కొట్ర వేణు, సునీల్, అశోక్, సతీష్, బాబురావు, రత్నాకర్, శ్రీను తదితరులు ఉండగా ఉన్నారు.

ఈ కార్యక్రమం లో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంపీపీ బీమగాని సౌజన్య,జిల్లా నాయకులు చాడ కొమురరెడ్డి,ఎంపీటీసీ సారంగం, అప్పని కర్ణాకర్, దౌడు భరత్, ఎంపీటీసీ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## దమ్మన్నపేటలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-దామెర

దామెర మండలం దమ్మన్నపేట గ్రామంలో 15 లక్షల రూపాయల విలువ గల సీసీ రోడ్డు పనులను మరియు 10 లక్షల రూపాయల విలువ గల డ్రైనేజీ పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ రాణి రఘుపతి రెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ రాణి మాట్లాడుతూ అంతర్గత సీసీ రోడ్లకు మరియు డ్రైనేజీ పనులకు నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ జాకీర్ అలీ. పిఎసిఎస్ చైర్మన్ బొల్లు రాజు .మండల ప్రధాన కార్యదర్శి ముదిగొండ కష్ణమూర్తి. దళిత బంధు చైర్మన్ గరిగే కష్ణమూర్తి. పిఎసిఎస్ డైరెక్టర్ దుబాసి అనిల్. బిక్షపతి. నరసింహారెడ్డి. సత్యం తదితర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీలను మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

నవతెలంగాణ-కాజీపేట

ఎస్సీ వర్గీకరణ చేయకుండా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎస్సీలను మోసం చేస్తుందని మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు మంద రాజు మాదిగ అన్నారు. ఎంఎస్పి పశ్చిమ నియోజకవర్గ ఇన్చార్జి చిలువేరు ఆశీర్వాదం మాదిగ ఆధ్వర్యంలో ఆదివారం కాజీపేట నందు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా మంద రాజు మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీల వర్గీకరణ చెయ్యకుండా మాదిగలను మోసం చేస్తున్న బీజేపీ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మహాజన నేత మంద కష్ణ మాదిగ ఆదేశాల మేరకు 13 న నిర్వహిస్తున్న హైదరాబాద్ విజయవాడ జాతీయ రహదారి దిగ్బంధాన్ని విజయవంతం చేయాలన్నారు రహదారి దిగ్బంధం చేసి మాదిగల సత్తా కేంద్ర ప్రభుత్వానికి చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సీనియర్ నాయకులు బండారి సురేందర్ మాదిగ, జేరిపోతుల సతీష్ మాదిగ, కాజీపేట్ మండల ఇన్చార్జి జేరిపోతుల సారంగపాణి మాదిగ, రేణిగుంట్ల మహేష్ మాదిగ, మంద స్వరాజ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఎంప్లాయి కేర్ ట్రస్ట్‌ను స్వాగతిస్తున్నాం

నవతెలంగాణ-సుబేదారి



ఉద్యోగుల ఎంప్లాయి కేర్ ట్రస్ట్ ను స్వాగతిస్తున్నాం అని టీ జీ వో అధ్యక్షుడు జగన్మోహన్ రావు అన్నారు. బడ్జెట్ పై వారు మాట్లాడుతూ సోమవారం 2023-24 సంవత్సరానికి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ముఖ్యంగా వ్యవసాయ రంగానికి, నీటి పారుదల రంగానికి పెద్దపీట వేయడం ద్వారా దేశంలోనే తెలంగాణ రైతు సంక్షేమ రాష్ట్రంగా అవతరించిందన్నారు. అదేవిధంగా విద్య వైద్య రంగాలకు ఎస్‌సి,ఎస్టీ, బిసి మైనారిటీల సంక్షేమానికి ముఖ్యంగా దళిత బంధు కొరకు అధిక నిధులు కేటాయించడం సంతోషం అని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు ,పెన్షనర్లు ఎదురుచూస్తున్న నగదు రహిత ఆరోగ్య పథకం సమర్థవంతంగా అమలు చేయడానికి 1 శాతం ఉద్యోగుల వాటా తో ప్రత్యేకంగా ఉద్యోగుల ఎంప్లాయి కేర్ ట్రస్ట్ నుఏర్పాటు చేస్తామని ఇందుకొరకు రూ.700 కోట్లు ప్రకటించడం శుభపరిణామం అని అన్నారు.

ఉద్యోగుల చిరకాల కోరిక నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కి, ఆర్థిక మంత్రి హరీష్ రావు , రాష్ట్ర మంత్రి వర్యులు ఉద్యోగుల శ్రేయోభిలాషి శ్రీనివాస్ గౌడ్ లకు టీజీఓ అసోసియేషన్ కతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు.

## విద్యాసామర్థ్యాల పెంపుదలకు తొలిమెట్టు

నవతెలంగాణ-వేలేరు



విద్యాసామర్థ్యాల పెంపుదలకు తొలిమెట్టు, బోధనాభ్యసన విజయానికి టిఎల్ఎం ఉపయోగ పడుతుందని తొలిమెట్టు విజయవంతా నికి, బోధనాభ్యసన విజయానికి ప్రతి టీచర్ టిఎల్ఎం ఉపయోగించాలని హన్మకొండ జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్ అన్నారు. ప్రతి టీచర్ బడిబయట పిల్లలు , డ్రాప్ అవుట్ లేకుండా చూడాలని తెలిపారు. మండలంలోని జెడ్పిహెచెస్ పీచర ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం హెచ్ఎం డి.నవీన్‌కుమార్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏఎంఓ శ్రీనివాస్ సందర్శించి మాట్లడారు. కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ హెచ్ ఎం.హున్యానాయక్, ఆర్పి ఎన్ ప్రవీణ్ కుమార్, సుమన్‌బాబు, నాగజ్యోతి, సిఆర్పి వెంకటేశ్, కాంప్లెక్స్‌లోని హెచ్ఎంలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### వేలేరు కేజీబీవీని సందర్శించిన ఏఎంఓ

మండలంలోని కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయాన్ని ఏఎంఓ శ్రీనివాస్ సంధర్శించి, పర్యవేక్షించారు. ఎస్ఓ శ్రవంతి, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేసారు. విద్యాభ్యసన, విద్యార్థులకు అవసరమయ్యే అన్నీ విషయాలలో నిబంధనలమేరకు నాణ్యత పాటించాలని తెలిపారు. పదవతరగతి విద్యార్థులు 10 జీపిఏ సాధించే విధంగా కష్టపడాలని సూచించారు. కార్యక్రమంలో సిఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కీర్తిరెడ్డి పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని గట్లకానీపర్తి గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి రంగా రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మరణించారు. బాధిత కుటుంబాన్ని సోమవారం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జీ చందు పట్ల కీర్తిరెడ్డి సందర్శించి పరామర్శించారు. ఆమె వెంట మండల అధ్యక్షులు గడ్డం రమేష్, బీజేవైఎం జిల్లా మాజీ అధ్యక్షులు తాటికొండ రవికిరణ్, నాయకులు గంగుల రమణా రెడ్డి, సత్యనారాయణ, రాఘవేంద్ర శర్మ, కర్ణాకర్, విద్యాసాగర్, కష్ణమూర్తి, సంతోష్, శ్రీను, స్రవంతి, సాంబయ్య పాల్గొన్నారు.

## మృతదేహం భావి వైద్యులకు పాఠ్యాంశం

నవతెలంగాణ-కాశిబుగ్గ



మృతదేహాలను వైద్యశాలలకు దానం చేయడం వలన భావి వైద్య విద్యార్థులకు పాఠ్యాంశంగా ఉపయోగ పడుతుందని కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్ అన్నారు. హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన అమృతమ్మ(85) అనే వృద్ధురాలు సోమవారం మృతిచెందగా కుటుంబ సభ్యుల కోరిక మేరకు తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమె పార్థివ దేహన్ని నగరంలోని కాకతీయ మెడికల్ కాలేజ్‌కి అప్పగించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ కళాశాలకు వచ్చే మృతదేహాలతో అనాటమీ విభాగంలో విద్యార్థులకు వైద్య విద్యతోపాటు వైద్య పరిశోధనలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో అనాటమీ ప్రొఫెసర్ మాధవి, స్రవంతి నేత్ర సేకరణ నిపుణుడు నరేందర్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, ఉపాధ్యక్షులు రాజమౌళి, ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్ రావు, అడ్వైజర్ రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి కేదారి, శంకర్ రెడ్డి, అమతమ్మ కుటుంబ సభ్యులు రామచంద్ర రెడ్డి, లక్ష్మి, స్రవంతి, మధుసూదన్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, ఆదిరెడ్డి, సాయిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## బైరి రవికృష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కాజీపేట



బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికష్ణ గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఫాతిమానగర్‌లోని వైష్ణవి గ్రాండ్ హోటల్‌లో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షు డు జాజుల శ్రీనివాస్‌గౌడ్ హాజరై రవి కష్ణ గౌడ్ సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్నామని తెలిపారు. రవి కష్ణ గౌడ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని భగవంతున్ని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్, దాడి మల్లయ్య యాదవ్, అన్నరపు యాకయ్య , వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,విక్రమ్,తాళ్ల సంపత్ కుమార్, సబ్బు అనిల్ కుమార్, పంజాల మధు గౌడ్, గొట్టే మహేందర్, నాగపూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్మికుల నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మట్టెవాడ



బిఆర్ఎస్ కార్మిక విభాగానికి అనుబం ధంగా ఉన్న తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికుల యూనియన్ మహాసభల్లోభాగంగా సోమవారం నదునూరి రాజేష్ కన్నా అధ్యక్షతన హన్మకొండ జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సూచనల మేరకు జిల్లా ఇన్చార్జి నాయిని రవి పర్యవేక్షణలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ మున్సిపల్ కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికుల ఎంప్లాయిస్ యూనియన్ హనుమకొండ జిల్లా నూతన కమిటీ అధ్యక్షులుగా నద్దునూరి రాజేష్ కన్నా, ప్రధాన కార్యదర్శిగా శ్రీ శెట్టి నరేందర్, కోశాధికారిగా పుల్ల పున్నం చందర్, తో పాటు 8 మంది ఉపాధ్యక్షులు, 10 మంది కార్యదర్శులు,30 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. రాబోయే రోజులలో కార్మికుల పక్షాన నిలబడి ఉద్యోగాలు క్రమబద్ధీకరించే వరకు పోరాడుతూ సమాన పనికి సమాన వేతనం దక్కే వరకు పోరాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు,కార్మిక విభాగం కార్మికులు పాల్గొన్నారు.

## గబ్బెట కృష్ణకు నంది అవార్డు

నవతెలంగాణ-ఐనవోలు

తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమంలో స్వరాష్ట్ర పోరాటంలో పనిచేసిన తెలంగాణ కవి, గాయకులకు ఉద్యమకారులకు నంది అవార్డ్స్ లపురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య, గద్దర్, విమలక్క, ఏపూరి సోమన్న నిర్మాల కిషోర్,దరువు అంజన్న ,గిద్దరాం నర్సయ్యలు హాజరై జిల్లాకు చెందినవారు ఐదుగురు అర్హులైనారు.అందులో ఒకరైన ఐనవోలు మండలం గరిమిళ్ళపల్లి గ్రామనికి చెందిన గబ్బెట వెంకటయ్య కుమారుడు గ్బబెట కష్ణ ను సన్మానించి నంది అవార్డును అందజేశారు.అనంతరం ఉద్యమ కళాకారుల ఐక్యవేదికకు కతజ్ఞతలు తెలిపారు.

## ఉద్యమకారునికి నాగుర్ల పరామర్శ

నవతెలంగాణ-నడికూడ

ఉద్యమకారుడు, నడికూడ మండల బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నారాగాని శ్రీనివాస్ అనారోగ్యంతో హన్మకొండ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. వీరిని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు పరామర్శించారు. అతనిఆరోగ్య పరిస్థితిపై డాక్టర్ల ను అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. శ్రీనివాస్ కు నేనున్నానని మనోధైర్యన్ని అందించారు. పరామర్శించిన వారిలో నడికుడ గ్రామ రైతు కోఆర్డినేటర్ నారగాని ఐలయ్య, నాగుర్ల యువసేన నాయకుడు లోకటి నగేష్, రైతు నాయకుడు వాంకే రాజు, బొమ్మ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


## గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్ది కృషి

నవతెలంగాణ-నల్లబెల్లి

నర్సంపేట నియోజకవర్గంలోని గ్రామాల అభివద్ధికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నాడని జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న అన్నారు. మండలంలోని బజ్జుతండా గ్రామంలో సోమవారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చొరవతో మంజూరైన సిసిరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని 100 శాతం సిసి రోడ్ల గ్రామంగా మార్చడమే ఎమ్మెల్యే లక్ష్యం అన్నారు. కోట్ల రూపాయల ఖర్చు చేసి నిర్మిస్తున్న ఈ రోడ్ల నిర్మాణాలు నాణ్యత ప్రమాణాలతో నిర్మించాలని అధికారులకు సూచించారు.







## జాతర ఏర్పాట్లపై మంత్రి ఎర్రబెల్లి సమీక్ష

నవతెలంగాణ-పాలకుర్తి

ఈ నెల 12వ తేదీ నుండి 16వ తేదీ వరకు చండిక అమ్మవారి ప్రతిష్ట కార్యక్రమంతో పాటు 17 వ తేదీ నుండి 21వ తేదీ వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జాతర ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నేడు మంగళవారం మండల కేంద్రంలో గల మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో ఉదయం 11 గంటలకు సమీక్ష నిర్వహిస్తారని ఆలయ ఈవో నండూరి రజిని కుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమీక్ష సమావేశానికి అన్ని శాఖల అధికారులు సమయపాలన పాటించి సకాలంలో హాజరై సమీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈవో నండూరి రజినీ కుమారి కోరారు.

## బడ్జెట్ పై హర్షం

నవతెలంగాణ-దేవరుప్పుల

తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, తెలంగాణ ప్రజల సంక్షేమం కోసం ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావు సోమవారం అసెంబ్లీలో రెండు లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జనగామ-సూర్యాపేట ప్రధాన రహదారి చౌరస్తాలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకొని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల పార్టీ ప్రధాన కార్య దర్శి చింతరవి, పల్లా సుందర్ రాంరెడ్డి, బస్వ మల్లేష్, కారుపోతుల బిక్షపతి, కోల్లూరి సోమన్న, నవీన్ నాయక్, కూతాటి నర్సింహ, చింత సోమయ్య లకావత్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారుల కొత్త దందా

### బెల్ట్ నిర్వాహకుల నుండి అధికారులకు మామూళ్లు - ప్రతినెల రూ. 2వేలు ఇవ్వాలని వసూళ్లు






నవతెలంగాణ-ములుగు

వెంకటాపూర్ మండలంలో మండలంలో ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారులతో కొత్త దందాకు లేపారు. మద్యం వ్యాపారులు నెలల అధికారులకు ఇచ్చే మాముళ్లను ఇకనుంచి బెల్టు షాపుల నిర్వాహకుల వద్దే వసూలు చేయాలని ఎక్సైజ్ అధికారులు, వైన్షాప్ యజమానులు కుమ్మక్కై ఇక నుంచి ప్రతి నెల రెండు వేలు ఇవ్వకపోతే బెల్ట్ షాప్‌లపై అధికారులచే దాడులు నిర్వహించి కేసులు పెట్టిస్తామని బెల్టు నిర్వాహకులను మద్యం వ్యాపారులు హెచ్చరిస్తున్నారు. షాపుల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మద్యం వ్యాపారుల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిపోయినట్టు తెలుస్తుంది. ఎక్సైజ్ అధికారులకు ప్రతినెల మామూళ్లు ఇస్తూ మద్యాన్ని అమ్మే బ్రాందీ షాపు యాజమానులుఅధికారులకు ఇచ్చే మామూళ్లు బెల్ట్ షాపు నిర్వహకుల నుండే వసూలు చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. 2023 జనవరి మాసం నుండి ప్రతి నెల రెండు వేలు ఇచ్చే వారు మాత్రమే మద్యం అమ్ముకోవాలని వైన్స్ వ్యాపారులు హెచ్చరిస్తున్నారు.ప్రతి నెల రెండు వేలు ఇస్తే గ్రామాల్లో ఎవరైనా మద్యం అమ్ముకోవచ్చని మద్యం వ్యాపారులు చెబుతున్నట్లు సమాచారం. మద్యం షాపుల్లో మాత్రమే ఎమ్మార్పీ ధరలకు అమ్ముతున్నారని, మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఉన్న బెల్ట్ షాపులకు మద్యాన్ని ఆటోలో డోర్ డెలివరీ చేస్తూ ఒక క్వార్టర్, ఒక బీర్ మీద ఆదనంగా పది రూపాయాలు వసూలు చేస్తున్నట్లు బెల్ట్ నిర్వహకులు ఆరోపిస్తున్నారు. ఆఫ్ బాటిల్ మీద 20 రూపాయాలు, ఫుల్ బాటిల్ మీద రూ.80లు వసూలు చేస్తున్నారని బెల్ట్ నిర్వహకులు విమర్శిస్తున్నారు.

#### మండలంలో113 బెల్ట్‌షాపులు...

వెంకటాపూర్ మండల కేంద్రంలో ఒక వైన్స్, లక్ష్మీదేవిపేటలో మరో వైన్స్ షాపు ఉంది. మండల కేంద్రంలోని వైన్స్ షాపు పరిధిలో68 బెల్ట్ షాపులు ఉండగా, లక్ష్మీదేవిపేట్ వైన్స్ పరిధిలో 45 బెల్ట్ షాపులు ఉన్నాయి. మండలంలో ఉన్న బెల్ట్ షాపుల నిర్వహకులు ఈ రెండు షాపుల్లో కాకుండా ఇతర మండలాల్లోని వైన్స్‌ల నుండి మద్యాన్ని తీసుకవచ్చి వస్తే వైన్స్ షాపులలో పనిచేసే వర్కర్లు బెల్ట్ షాపుల మీద దాడులు నిర్వహిస్తూ మద్యాన్ని స్వాధీనం చేసుకోవడమే కాకుండా నిర్వహకులపై దాడులు చేస్తూ భయ భ్రాంతులకు గురిచేస్తున్నట్లు బెల్ట్ వ్యాపారులు ఆరోపిస్తున్నారు.మండలంలోని మద్యం వ్యాపారులు ప్రతినెల 113 మంది బెల్ట్ నిర్వహకుల నుండి వసూలు చేస్తున్న రెండు లక్షల ఇరవై ఆరు వేల రూపాయాలు మామూళ్ల రూపంలో ఎవరికిఇస్తున్నారో తెలియడం లేదు. ఎక్సైజ్ అధికారులకు ఇస్తున్నామని వైన్స్ వ్యాపారులు బెల్ట్ నిర్వహకులకు చెబుతున్నప్పటికీ అంత పెద్దమొత్తంలో ఎక్సైజ్ అధికారులకు మామూళ్ల ఇస్తున్నారా..? లేదా వైన్స్ వ్యాపారులే అధికారుల పేరు చెప్పి నొక్కేస్తున్నారా..? అనేది జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపడితే తెలుస్తుంది. ఇట్టి విషయమై ములుగు ఎక్సైజ్ సీఐ సుధీర్ కుమార్‌ను ఫోన్లో సంప్రదించగా అలాంటిదేమీ తమ దృష్టికి రాలేదని బదులిచ్చారు.

# సంఖ్యాబలమే తప్ప స్పష్టత లేని కాంగ్రెస్

### "అవిశ్వాసం"లో అయోమయం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి పరువు నిలుపుకునేంత సంఖ్యాబలం ఉంది. కానీ ఆ పార్టీ కౌన్సిలర్లకు తమకేమీ కావాలో అనే విషయంలో స్పష్టత కొరబడినట్లు కనిపిస్తుంది. కౌన్సిల్లో సంఖ్యాబలమే తప్ప అక్కడ ప్రాతినిధ్యం వహించే ప్రజా ప్రతినిధులకు స్పష్టత లేదనేది సుస్పష్టం. మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్‌లపై వారి సొంత పార్టీకి చెందిన అధికార పార్టీ కౌన్సిలర్లు తమ అసమ్మతిని నిరూపించుకునేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కోరుతూ రెండు రోజుల క్రితం కలెక్టర్ సిహెచ్ శివలింగయ్యకు ఇచ్చిన వినతి పత్రం(నోటీస్)లో బిఆర్ఎస్‌కు చెందిన ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన 8 మంది కౌన్సిలర్లు కూడా సంతకాలు చేయడం గమనార్హం. అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లకు ఎందుకు మద్దతిస్తున్నారన్న విషయమై కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల నుండి సరైన సమాధానం రావడం లేదు. జనగామ మున్సిపాలిటీ కౌన్సిల్లో ప్రతిపక్ష హోదాలో ఉన్న కాంగ్రెస్ కౌన్సిలర్లు అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లతో జత కట్టడం వెనుక ఉన్న మతలబు అంతుపట్టక రాజకీయ పరిశీలకులతో పాటు సామాన్య ప్రజానీకం కూడా తలలు పట్టుకుంటున్నారు. ఇక్కడే కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు అయోమయానికిగురవుతున్నారని, సొంత పార్టీ నాయకత్వం పట్టించుకోకపోవడం,ఐక్యం చేసుకోకపోవడం వల్ల అధికార పార్టీ నాయకుల ఎత్తులకు చిత్తవుతున్నట్లు తేటతెల్లం అవుతోంది.

#### సంఖ్యా బలమున్నా...

మున్సిపల్ కౌన్సిల్లో కాంగ్రెస్ పార్టీకి ఆశించిన సంఖ్యాబలం ఉన్నప్పటికీన అధికార పార్టీ నేతలతో బేరసారాలాడడంలో విఫలమవుతున్నారని స్థానికంగా చర్చించుకుంటున్నారు. అన్నీ అనుకూలించి అనుకున్నది అనుకున్నట్లు జరిగిన పక్షంలో అధికార అసమ్మతి కౌన్సిలర్లతో మీ డిమాండ్స్ ఏమిటి అన్న ప్రశ్నకు ఏ ఒక్క కాంగ్రెస్ కౌన్సిలర్ నుండి స్పష్టమైన సమాధానం రావడం లేదు. జనగామ మున్సిపాలిటీ కౌన్సిల్లో 2020 జనవరిలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు 13, కాంగ్రెస్ 10, బిజెపి 4, ముగ్గురు స్వతంత్రులు గెలుపొందిన విషయం తెలిసింది. ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలతో ఇరువురు కాంగ్రెస్ కౌన్సిలర్లు మారబోయిన పాండు, మల్లిగారి చంద్రకళలు బిఆర్ఎస్‌లో చేరారు. దీంతో అధికార పార్టీ సంఖ్యాబలం 15కు చేరుకోగా, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల సంఖ్య 8కి పడిపోయింది. గత నెల 25న అధికార పార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు తిరుగుబాటు జెండా ఎగురవేసి క్యాంపు రాజకీయాలకు తరలిపోయిన సంగతి తెలిసిందే. అయితే కౌన్సిల్లో అసమ్మతి తీర్మానం ప్రవేశపెట్టేందుకు 2/3 మెజార్టీ అవసరం ఉంటుంది. అంటే ప్రస్తుతం ఉన్న కౌన్సిల్ సభ్యుల సంఖ్య ప్రకారం అధికార పార్టీ అసమ్మతి సభ్యులకు కాంగ్రెస్ కౌన్సిలర్ల మద్దతు తప్పనిసరి అయింది. క్యాంపు ముగించుకొని వచ్చిన బిఆర్ఎస్ కౌన్సిలర్లు ఈనెల 2న కాంగ్రెస్ కౌన్సిలర్లను సంప్రదించారు. అప్పటికే మూడు ముక్కలై మున్సిపల్ కౌన్సిల్‌ని కానీ, తమను గాని అసలే పట్టించుకోని సొంత పార్టీ అధిష్టానంపై రగిలిపోతున్న కాంగ్రెస్ కౌన్సిలర్లు అయోమయానికి గురై, సరైన షరతులు లేకుండానే అధికార పార్టీ అసమ్మతి కౌన్సిలర్లకు మద్దతు ఇచ్చినట్లు ప్రచారం జరుగుతుంది.

#### అన్నీ అనుకున్నట్లు జరిగితే...

కాలం అనుకూలించి అన్నీ అనుకున్నట్లు జరిగితే అధికార పార్టీకి చైర్ పర్సన్ పదవి, అసమ్మతికి మద్దతు ఇస్తున్న కాంగ్రెస్ పార్టీకి వైస్ చైర్మన్ పదవి దక్కుతోందని పట్టణంలో ప్రచారం జరుగుతోంది. ఇది కేవలం కొంతమంది ఊహ మాత్రమే. వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా కూడా ఉండవచ్చు. ఇదే విషయమై మున్సిపాలిటీకి మొదటి సారి ఎన్నికైన కాంగ్రెస్ కౌన్సిలర్ ఒకరిని ప్రశ్నించగా తమకు అలాంటి ఉద్దేశం ఏదీ లేదని, ప్రస్తుత చైర్ పర్సన్ మారితే చాలునని అయోమయమైన సమాధానం చెప్పారు. సీనియర్ సభ్యురాలి వద్ద ఇదే ప్రస్తావన తీసుకురాగా అవసరమైతే తామే మున్సిపల్ చైర్మన్ పదవిని చేపడుతామని ధీమాగా సెలవిచ్చారు. ఈ ఒక్క మాటతోనే కాంగ్రెస్ మున్సిపల్ కౌన్సిలర్లలో ఏమాత్రం స్పష్టత లేదనేది అవగతం అవుతుంది. అసమ్మతికి మద్దతు ఇవ్వడం వల్ల తమకేమీ కావాలో కౌన్సిల్‌కు ఒనగూరే లాభనష్టాలేమిటో చర్చించుకుని స్పష్టమైన విధానాలతో కాంగ్రెస్ కౌన్సిలర్లు ముందుకు సాగాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## నంది అవార్డులు అందుకున్న కళాకారులు

నవతెలంగాణ-పాలకుర్తి

కళా రంగంలో ప్రతిపనం కనబరిచిన పాలకుర్తి మండలానికి చెందిన కళాకారులు నంది అవార్డును అందుకున్నారు. సోమవారం హనుమకొండలో గల ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో 2023రాష్ట్రఉత్తమ నందిఅవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన చిందు యక్షగాన కళాకారుడు గడ్డం జలంధర్‌తో పాటు మలిదశ తెలంగాణ ఉద్యమ కళాకారుడు గోపాలపురం గ్రామానికి చెందిన చెరిపెల్లి సునీల్‌లు స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, అరుణోదయ సాంస్కృతిక సారథి వ్యవస్థాపకురాలు విమలక్క, గద్దర్, ఏపూరి సోమన్న, గిద్దె రామ నర్సయ్యల చేతుల మీదుగా నంది అవార్డులను అందుకున్నారు.

## పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-బచ్చన్నపేట

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నక్కవానిగూడెం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని యాదవ కులానికి చెందిన పయ్యావుల రేణుక కడుపు నొప్పి విపరీతంగా రావడంతో భరించలేక ఇంటిలో ఉన్న గడ్డి మందును తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో చికిత్స కోసం జనగామ ఏరియా హాస్పిటల్‌కు తరలించారు. మెరుగైన చికిత్స కోసం వరంగల్ ఎంజీఎం తరలించగా హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మరణించిందని తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సృజన కుమార్ తెలిపారు.

## జాతీయ స్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తా చాటిన కీర్తన

నవతెలంగాణ-పాలకుర్తి

జాతీయస్థాయి అథ్లెటిక్స్ క్రీడల్లో సత్తా చాటిన కీర్తన రజత పథకాన్ని కైవసం చేసుకుని జాతీయస్థాయిలోనే పాలకుర్తి కీర్తి పతాకాన్ని ఎగురవేసింది. మండలంలోని గూడూరు గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన చెరుపెల్లి కీర్తన చదువుతోపాటు క్రీడల పట్ల దృష్టి పెట్టింది.మండల కేంద్రంలో గల సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో విద్యానభ్యసిస్తూ మండల, జిల్లా, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభను కనబరిచింది. పాలకుర్తి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నుండి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల డిండి అకాడమీలో విద్యనభ్యసిస్తూ క్రీడారంగంలో శిక్షణ పొందుతున్న కీర్తన ఈనెల 4,5 తేదీలలో మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని పాలకుర్తి కీర్తి పతాకాన్ని ఎగురవేశారని పాఠశాల ప్రిన్సిపాల్ అనుముల లక్ష్మి సోమవారం తెలిపారు. ఖేల్ ఇండియా యూత్ క్రీడల్లో అథ్లెటిక్స్ 2000 మీటర్ల స్టీపుల్ చేంజ్‌లో ఏడు నిమిషాల 37 సెకండ్లలో గమ్యాన్ని చేరుకొని జాతీయస్థాయిలోనే ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న కీర్తన సత్తాచాటి రజత పథకం సొంతం చేస్తుందని తెలిపారు. కీర్తన సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ క్రీడలపై మక్కువతో పథకాలు సాధిస్తూ వస్తుందని తెలిపారు. కీర్తనను గురుకుల పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, పిడి సుశీల, పిఈటి కళ్యాణిలతోపాటు ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

## వ్యవసాయంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వ్యవసాయ క్షేత్ర పంట పొలాల భూమిలో శ్రీ నలంద పాఠశాలలో సస్య భారత్‌లో భాగంగా విద్యార్థిని విద్యార్థుల తో ఫీల్డ్ ట్రిప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల,ప్రధానోపాధ్యాయులు పాలడుగుల. రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయం ప్రాముఖ్యత, రైతుల కష్ట, నష్టాలు రైతులు పంటలు ఎలా పండిస్తారో వాటి వలన కలిగే ప్రయోజనాలను వివరించి భావితరాల వారు కూడ వ్యవసాయం పట్ల మక్కువ,రైతుల పట్ల గౌరవంగా ఉండాలని, సేంద్రియ ఎరువుల గురించి ఏ ఏ కాలంలో ఏయే పంటలు వేస్తారో ముఖ్య విషయాలను రైతుల ద్వారా వివరించారు.విద్యార్థులు కూడ తోట (మిర్చి) లో దిగి కాసేపు రైతులతో అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. మొక్కజొన్న పంటలను సందర్శించి విత్తనములు వేసే దగ్గర నుంచి పంట దిగుబడి వచ్చే వరకు పాటించవలసిన పద్ధతులను రైతులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరు రైతులను ప్రోత్సహించాలని జంక్ ఫుడ్,కూల్ డ్రింక్స్ మానేసి పండ్లు పండ్ల రసాలను, ఆకుకూరలు, కాయకూరలను అలవాటు చేసుకోవాలని సూచించారు.వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫౌండర్, ప్రెసిడెంట్, మంగళపల్లి హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠశాల యొక్క యజమాన్యం నిర్వహించడం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిజిఎం.చేతన్,ఆర్ఐ రాంకీ, జెడ్‌పిసి మహేష్, అకడమిక్ చైన్ డి.యాకన్న, ఏఓ యాకన్న, ఉపాధ్యాయినీలు, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అధికారమే లక్ష్యంగా పనిచేయాలి : భాస్కర్ రెడ్డి

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ స్థానాలు గెలిచి అధికారము లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పసర గ్రామంలోని కోన్ డ్రెడ్డి చెన్నారెడ్డి గార్డెన్‌లో మండల అధ్యక్షుడు మద్దినేని తేజ రాజు అధ్యక్షతన బిజెపి ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భాస్కర్ రెడ్డి హాజరై మాట్లాడారు.మండలంలోని పోడు సాగు చేయు రైతులందరికీ, పట్టాలు ఇవ్వలనీ, ఇల్లు లేని పేద, వారికి ఇల్లు స్థలం ఉన్నవారికి, ఇంటి నిర్మాణ నిమిత్తం 8 లక్షలు ఇవ్వాలని, యాదవ సోదరులకు రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలన్నారు. చల్వాయిలో పోలీస్ బెటాలియన్‌లో భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలనీ సమావేశంలో పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమములో మహబూబాద్ పార్లమెంటు కో కన్వీనర్ తక్కెళ్ళపల్లి దేవేందర్ రావు, సురేష్, చోగాని స్వప్న,చంద జ్యోతి,కొత్త సురేందర్, భూక్య జవహర్‌నాయక్, రాకేష్‌యాదవ్, మెరుగు సత్యనారాయణ,ఎడ్డునూరి రమేష్, బైరు మహిపాల్ రెడ్డి, అంతి రెడ్డి రమాదేవి, తుంగతుర్తి స్వప్న,బొమ్మెర బోయిన వీరబిక్షం,సమ్మయ్య,బొబ్బల శ్రీనివాస్, అలుగుబెల్లి పూర్ణ,మూల కుమార్, బద్దం జనార్ధన్,పశువులేటి కిరణ్,బూర్గుల చంద్రమౌళి,రామచంద్రు,కంచర్ల చంద్రశేఖర్, సోమిరెడ్డి, వద్దుల వీరేందర్, సంజీవరెడ్డి, నాగరాజు, రాజు, నీరటి కుమార్, కల్తి బాబురావు,ఈకజగ్గారావు,ఎన్.వెంకటేశ్వరరావు,ఈక రాంబాబు, ఎట్టి చెన్నయ్య, బొంతల రాజు,నేతాజీ,మల్లేష్ లలిత, కుమారస్వామి పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన 2023-2024 రాష్ట్ర బడ్జెట్ లో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించి మొండిచేయి చూపించి తీవ్ర అన్యాయం చేస్తూ అరకొర కేటాయింపులు మాత్రమే జరిపిందని, మొత్తం బడ్జెట్ 2,90,396 కోట్లు కాగా అందులో విద్యారంగం వాటా 19,093 కోట్లు 6.57% శాతం కేటాయించడం జరిగిందని, ప్రభుత్వ విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసేందుకే ఈ కేటాయింపులని ఎఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఎన్ఎ స్టాలిన్, విమర్శించారు. సోమవారం ఎన్ఎ స్టాలిన్ పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్‌లో కనీసం 30% శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని అనేక నివేదికలు చెబుతున్నా బడ్జెట్లో విద్యారంగం వాటా ఏ ఏటి కాయేడు కుంచించుకుపోతూ 6.57% శాతంకు తగ్గడం రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న వివక్షతకు అద్దం పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2014-15 బడ్జెట్లో 10.9% శాతం నుండి ఈ సంవత్సరం బడ్జెట్‌లో 6.57% శాతం వరకు దశలవారీగా విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ వస్తుందని అన్నారు. ఈ బడ్జెట్‌లో ప్రధానంగా పాఠశాల విద్యకు 16,092 కోట్లు కేటాయించగా, ఉన్నత విద్యారంగానికి 3001 కోట్లు కేటాయించారని అన్నారు. ఈ నిధులు విద్యావ్యవస్థకు ఏ మాత్రం సమంజసం కాదన్నారు. అదేవిధంగా మన ఊరు-మన బడికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26,065 ప్రభుత్వ పాఠశాలల్లో 7,289 కోట్ల రూపాయలు కేటాయించడం దారుణమని, వాటిలో మొదటి దశలో సంవత్సరం 3497 కోట్ల రూపాయాలతో 9123 ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలు ఎలా జరుగుతాయన్నారు.పాలకులు కార్పొరేటుకు తొత్తులుగా మారి ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని, దానిలో భాగంగానే ప్రతి ఏటా బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు తగ్గిస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తూ సర్వ నాశనం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. విద్యాశాఖకు ఈ బడ్జెట్ ఏ మూలకూ సరిపోదని, వేతనాలు, నిర్వహణ ఖర్చులకే ఇది సరిపోతుందని అన్నారు. గతంలో చేసిన కేటాయింపులకంటే తగ్గించడం దారుణమని, రాష్ట్రంలో ఉన్న ప్రతి యూనివర్సిటీలకు 300 కోట్ల నుండి 1000 కోట్ల రూపాయల వరకు ప్రత్యేక నిధులను వెచ్చించి విడుదల చేయాలని అనేక నివేదికలు చెప్పిన దానిని ఈ బడ్జెట్లో విస్మరించడం బాధకరమని వారు అన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి పెరిగిన రాష్ట్ర బడ్జెట్‌కు అనుగుణంగా విద్యారంగానికి అధిక నిధులు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఇదే చివరి బడ్జెట్

### బిజెపి జిల్లా అధ్యక్షుడు రామ్‌చందర్ రావు

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావుకు ఇదే చివరి బడ్జెట్ అని బిజెపి మానుకోట జిల్లా అధ్యక్షుడు వద్దిరాజు రామచంద్రరావు అన్నారు. భారతీయ జనతా పార్టీ తొర్రూరు మండల కార్యవర్గం స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేశారు. తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈసమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈనెల 10నుండి 25వరకు జరిగే స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లపై కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. రాష్ట్రంలో కేసిఆర్‌కు ఇదే చివరి బడ్జెట్ అని తెలిపారు . రాష్ట్రంలో బీజేపీ నేతత్వంలో పేదల ప్రభుత్వం రాబోతుంది అని ఆదిశగా పార్టీ పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది అని అన్నారు. ఈ నెల 10తేది నుండి రాష్ట్ర వ్యాప్తంగా శక్తి కేంద్రాల వారీగా స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి వారికి వాటి ప్రయోజనాలు తెలియజేయడంతో పాటుగా కేసీఆర్ సర్కారు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తి చూపడం జరుగుతుందని తెలిపారు. కేసీఆర్ సర్కారు ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజా కంఠక బడ్జెట్ అని,పేదల నడ్డి విరిచే బడ్జెట్ అని ఆరోపించారు.రైతుల లక్ష రూపాయల రుణమాఫీ పై బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదని, పేదలకు సొంతింటి నిర్మాణం కోసం 3లక్షలు ఏమాత్రం సరిపోదని, 7లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రి గా అప్ గ్రేడ్ చేయాలని, తొర్రూరు డివిజన్‌లోనూతన ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు లేగా రాం మోహన్ రెడ్డి, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, జిల్లా కార్యదర్శులు పరుపాటి రాం మోహన్ రెడ్డి,రచ్చ కుమార్, జిల్లా నాయకులు అన్నం మధుసూదన్ రెడ్డి, మంగళపల్లి యాకయ్య,పైండ్ల రాజేష్,గడ్డలశేఖర్,రాయపురం రాజకుమార్,గంధం రాజు, నూకల నవీన్,విజయ్ కుమార్, శ్రీకాంత్, శ్రీరాములు,బొల్లం సాయి, ప్రవీణ్, సిహెచ్ శ్రీనివాస్,ఎస్.శ్రీనాథ్, వివిధ గ్రామాల శక్తి కేంద్రం ఇంఛార్జిలు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గిరిజన బంధు మార్గదర్శకాలు విడుదల చేయాలి

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన బంధు మార్గదర్శకాలను వెంటనే విడుదల చేసి పథకాన్ని అమలు చేయాలని సేవాలాల్ సేన మహబూబాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గిరిజనులకు ఇచ్చిన హామీ అయినటువంటి గిరిజన బంధు పథకం మార్గదర్శకాలు అమలు చేసి గిరిజన బంధు పథకాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి లబ్ధిదారులైన గిరిజనులకు గిరిజన బంధు పథకాన్ని అందించాలని అన్నారు. అదే విధంగా ఫిబ్రవరి 15 న సేవాలాల్ మహారాజ్ జయంతి రోజు సెలవుదినంగా ప్రకటించాలని, మునుగోడు ఉప ఎన్నికలకు ముందు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనులకు ఇచ్చిన హామి గిరిజన బంధు పథకాన్ని అమలు చేయాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి కార్యక్రమానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని, సేవాలాల్ సేన మండల కమిటీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ రైతు సేన మండల అధ్యక్షులు గుగులోతు నరేష్ నాయక్, లక్ష్మా నాయక్, మోహన్ నాయక్, చిరంజీవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మూలవాసులకు అన్యాయం

నవతెలంగాణ-కొత్తగూడ

అన్ని రంగాల్లో మూలవాసులైన ఆదివాసులకు అన్యాయం జరుగుతుందని, అధికార యంత్రాంగం అన్యాయం తలపెడుతుందని తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలూరి రాజు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నువ్వు బజ్జీలలో గిరిజన సంక్షేమం పడకేసిందన్నారు. సామాజిక వర్గాల పేరుతో అధికారులు దాగుడుమూతలు ఆడుతున్నారని ఆరోపించారు. అధికారుల స్వార్థపూరిత విధానాల వల్ల గిరిజన తెగల అభివృద్ధికి గొడ్డలిపెట్టుగా తయారైందని విమర్శించారు.గిరిజనుల అభివృద్ధికి విఘాతం కలిగిస్తూ అన్ని రకాలుగా ఆదివాసి గిరిజనులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. విద్యా ఉపాధి కల్పనలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తూ ఈ రంగాల పైన పూర్తి పర్యవేక్షణ చేయకుండా హిస్టారికల్ వివరిస్తున్న తీరు జిల్లాలో కొట్టొచ్చినట్లు ఉందన్నారు. గత కొంత కాలంగా ఈఎస్ఎస్ పథకం, గిరి వికాస్ పథకం లాంటి పథకాలు నిర్లక్ష్యానికి గురైనాయని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు కుంజ నర్సింగరావు, వజ్జ నాని, ప్రవీణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ నియమాల చట్టాన్ని ఉపసంహరించుకోవాలి




నవతెలంగాణ-గార్ల

అటవీ సంరక్షణ నియమాలు 2022 చట్టాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఎఐకేయంఎస్ జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు.ఆటవి సంరక్షణ నియమాలు చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, ఆదివాసిల పట్ల రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని మండల పరిధిలోని చిన్న కిష్టాపురం గ్రామంలో సోమవా ఏఐకేయంఎస్ అధ్వర్యంలో అందోళన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైగర్ జోన్ అభయ అరణ్యాల పేరుతో గూడూరు మండలం దొరోని తిమ్మాపురం గ్రామాన్ని ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఖాళీ చేయాలని విడుదల చేసిన జీవోను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జీవో కాపీలను దగ్ధం చేశారు.పోడు సమస్యలపై ఫిబ్రవరి 13వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమానికి ఆదివాసులు, పోడు సాగుదారులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శి లు సూత్రపు మనోహర్ ,మట్టపల్లి వీరభద్రం, నాయకులు సక్రు,బి మంగీలాల్, రాములు, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీల సాగులో ఉన్న భూములు లాక్కునే ప్రయత్నం

నవతెలంగాణ-వెంకటాపురం

ఆదివాసీల అధీనంలో ఉన్న పోడు భూములను లాక్కునేందుకు గ్రామసభల పేరుతో అధికారులతో ప్రభుత్వం కాలయాపన చేయిస్తుందని నవానిర్మాణ సేన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వాసం నాగరాజు ఎద్దేవా చేశారు. సోమవారం బర్లగూడెం గ్రామపంచాయతీలో పోడు పత్రాల పునపరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆదివాసీ నవ నిర్మాణ సేన రాష్ట్ర కార్యనిర్వాహన అధ్యక్షులు వాసం నాగరాజు హాజరు కావడం జరిగింది.ప్రభుత్వం కుట్ర పూరీతంగానే దరఖాస్తుల పునః పరిశీలన వ్యవహారాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. పోడు భూములను లాక్కుందుకే అధికారుల చేత ఈ నాటకాలు ఆడిస్తోందని అన్నారు. ప్రభుత్వానికి నిజంగా ఆదివాసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే పునః పరిశీలన దరఖాస్తు ఫారంలో 2005 సంవత్సరం తర్వాత సాగులో ఉన్నవారు అనే పదాన్ని పెట్టి ఉండరు అని విమర్శించారు. పట్టాలు ఇస్తామని చెప్పి ప్రభుత్వానికి అనుకూలంగా దరఖాస్తు పత్రాలను తయారు చేసిందన్నారు. 2005 సంవత్సరం తర్వాత సాగులో ఉన్నామని పోడు రైతుల నుండి సంతకాలు చేకరించి, ఇది అటవీ హక్కుల చట్టానికి విరుద్ధంగా ఉన్నట్లు చిత్రీకరించి, పోడు భూములని లాక్కునే ప్రయత్నమని తెలియజేశారు. బర్లగూడెం, ఎదిరా గ్రామపంచాయతీ ల్లో పోడు గ్రామసభలు గతంలో రద్దు అయ్యాయి అని తెలిపినారు. కానీ ప్రభుత్వం మాత్రం గ్రామ సభ జరిగి ఎఫ్ఆర్‌సి కమిటీ గ్రామసభలో 2005 తర్వాత సాగులోకి వచ్చారని అందుకు సంబంధించిన 154 రద్దు చేసినట్లు తప్పుడు నివేదికలు అధికారులు పంపినట్లు అయన అధికారుల పైన మండిపడ్డారు. ప్రజల కోరిక మేరకు పోడు గ్రామసభను రద్దు చేసినట్లు సభాఅధ్యక్షులు కోర్స నర్సింహామూర్తి ప్రకటించిన విషయాన్నీ ఆయన గుర్తు చేశారు. రద్దు చేసినట్లు తీర్మానం కూడా చేసినట్లు తెలియజేశారు. షెడ్యూల్డ్ చట్టాలను అతిక్రమించిన అధికారులకు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు శిక్ష తప్పదన్నారు. అన్ని దరఖాస్తులను పునః పరిశీలన చేయాలని సాగుదారులు అందరికి హక్కు పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెసా గ్రామసభలు ఏర్పాటు చేసి పెద్దల సాక్ష్యాన్ని, అటవీ హక్కుల కమిటీ అభిప్రాయాలను తీసుకోని జిల్లా కమిటీ పంపిస్తే ఆదివాసీలకు న్యాయం జరుగుతుంది అన్నారు. అందరికి హక్కు పత్రాలు ఇవ్వకపోతే రోడ్డు ఎక్కి నిరసన తెలుపుతామని ఆదివాసీలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## హత్ సే హత్ జోడోకు వెంకటాపురం నేతలు

నవతెలంగాణ-వెంకటాపురం

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ములుగు జిల్లా మేడారం నుండి ప్రారంభించిన హత్ సే హత్ జోడో కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం మండల కేంద్రం నుండి కాంగ్రెస్ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పీఏసిఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎదిరా సర్పంచ్ సమ్మయ్య, ఎంపీటీసీలు సీతాదేవి, నాయకులు చిడెం శివ, నాగరాజు, ఉప్పల హరి, రమేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు, తదితరులు తరలి వెళ్లారు.

# ఇది ప్రజా సంక్షేమ బడ్జెట్

### మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య, జెడ్పీటీసీ, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమం, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పనిచేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రివర్యులు హరీష్ రావు రెండు లక్షల 90 వేల కోట్లతో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా సంక్షేమ బడ్జెట్ అని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, జడ్పిటిసి, జెడ్పి ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, దళితుల సంక్షేమం, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగం, గృహ నిర్మాణ రంగం, తాగునీరు, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమన్నారు. మునుపెన్నడూ లేని విధంగా బడ్జెట్లో ప్రజా సంక్షేమానికి ఎక్కువ నిధులు కేటాయించారు అన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్,మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అనుమండ్ల దేవేందర్ రెడ్డి, తొర్రూర్ మండల, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శులు నలమాస ప్రమోద్, కుర్ర శ్రీనివాస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షులు ధరావత్ జై సింగ్ నాయక్, దొంగరి శంకర్, బిజ్జల శ్రీనివాస్, ఎర్ర సంపత్,ముద్దసాని సురేష్,రాయిశెట్టి ఉపేందర్, తూర్పాటి రవి,పేర్ల జంపా, బాలకృష్ణ, అపవాత్ సురేష్,కిషన్ నాయక్, రమేష్,శోభన్, జటోత్ సురేష్, అషయ్య,సాయి ముకేష్, మెండిస్,మాలిక్, వేల్పుకొండా రమేష్, సుధాకర్, యూత్ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

### మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ

నవతెలంగాణ-తొర్రూరు

ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయి శెట్టి ఉపేందర్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి రాయిశెట్టి ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని నెరవేర్చాలని అధికారంలోకి వచ్చిన వెంటనే వంద రోజుల్లోనే ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చినా కేంద్ర ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని బిజెపిపై మాదిగల తిరుగుబాటు తప్పదని, ఇప్పటికైనా షెడ్యూల్ కులాల వర్గీకరణ సాధన కోసం మాదిగ ప్రజలు, విద్యార్థులు, మేధావులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఎస్సీల వర్గీకరణ లేకపోతే మాదిగ జాతికి సామాజిక న్యాయం దక్కదు అన్నారు. అందుకోసం భారత రాజ్యాంగం ద్వారా విశ్వరత్న బాబా సబ్ అంబేద్కర్ మనకు రిజర్వేషన్లతో పాటు సమానత్వ హక్కును మరియు ఒక ఓటు ఒక విలువ అంటూ ఓటు అనే వజ్రాయుధాన్ని మనకు అందించి పాలనలో మనలను భాగస్వామ్యం చేసి, మన జాతుల మనుగడకు తన జీవితకాలమంతా పోరాడితే అలాంటి భారత రాజ్యాంగం కేంద్రంలోని మతవాదుల పాలనలో పెను ప్రమాదంలో పడిపోయిందన, కేంద్ర పాలకులు మతోన్మాత్తును నెత్తినెక్కించుకొని రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ప్రజల హక్కులను కాలరాస్తు ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తూ నిచ్చెన మెట్ల కుల వ్యవస్థను ప్రోత్సహిస్తూ కులాల, మతాల మధ్యన చిచ్చు రేపుతూ దేశాన్ని అగ్నిగుండంగా మారుస్తూ రిజర్వేషన్లు తొలగించే కుట్ర చూస్తూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేస్తూ, రిజర్వేషన్ వర్గాలకు తీరని అన్యాయం చేస్తున్నా బిజెపిపై ఎస్సీ, ఎస్టీ, బీసీలు మైనార్టీలు మరి ముఖ్యంగా దళితులపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను అడ్డులేకుండా పోయిందని దీనిపై రిజర్వేషన్ వర్గాలన్నీ అంతా ఏకమై ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రభుత్వంపై తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలో ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ జోడోకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-మంగపేట

సోమవారం తాడ్వాయి మండలం మేడారం వనదేవల సన్నిధి నుండి ప్రారంభమైన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాత్ సే హాత్ జోడో పాదయాత్రకు మండలంలోని 25 గ్రామాపంచాయతీల నుండి టాటా మ్యాజిక్, కార్లలో వేలాదిగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తరలివెల్లారు.ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి, పార్టీ అనుభంధ బీసీ, ఎస్సీ, ఎస్టీ, కిసాన్, మహిళా, మైనార్టీ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో వేలాదిగా తరలివెల్లారు. మేడారం నుండి ప్రారంభమైన పాదయాత్రను అనుసరిస్తూ ములుగు జిల్లా పసరలో జరిగే భహిరంగ సభలో పాల్గొననున్న తెలిపారు. పాదయాత్ర స్పూర్తితో మండలంలో ఇప్పటికే గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని చేపట్టి ప్రజలకు టీఆర్ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను వివరించినట్లు తెలిపారు.పాదయాత్రలో మండలంలోని గొత్తికోయల కొమ్ముదాన్సు ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వందమంది గొత్తికోయలను మండలం నుండి పసరకు తరలించి ఆదివాసీ గిరిజన సాంప్రదాయం నత్యాలతో రేవంత్ రెడ్డి పాదయాత్రకు స్వాగతం పలకనున్నట్లు సోమయ్య, జయరాం రెడ్డిలు తెలిపారు.

